





# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 77 | వెల : 4 | ఆదివారం 02 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


## ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో
# 8మంది సజీవసమాధి

**భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి**
**టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు**
**ఘటనాస్థలికి చేరుకున్న ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు**
**సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి**



**దోమలపెంట,మార్చి1:** ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రక టన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమా దస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు.ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతి పక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడ ుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదే హాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగు తున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృత దేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గరకు ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు చేరుకున్నారు.

## అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్
# కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం

**ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మోడీ**



**న్యూఢిల్లీ,మార్చి1:** ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రప ంచ శక్తిగా రూపొందుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు.

భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని, మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు.

తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు.

## మహిళా దినోత్సవం రోజున
# కొత్త పథకాలకు శ్రీకారం

**పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ**
**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**



**హైదరాబాద్,మార్చి1:** మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం
## ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,మార్చి1:** ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు.ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకో గలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజు లుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడా లన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు.



**ప్రజల వద్ద రూ.6400 కోట్ల**
## విలువైన 2వేల నోట్లు
**మరోమారు మార్చుకునే అవకాశం ఇచ్చిన ఆర్‌బిఐ**

**న్యూఢిల్లీ,మార్చి1:**దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది.




**మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు**
**8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,మార్చి1:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందిం చబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహి ళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారం భించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
## సిఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు

**-హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు**
**-అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు**



**హైదరాబాద్,మార్చి1:** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తి గతంగా విమర్శలు చేస్తున్నారని, అబ ద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పను లను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు.

# బిజెపికి కులగణనపై మాట్లాడే హక్కు లేదు
## రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,మార్చి1:** బీజేపీకి కుల గణన మీద మాట్లాడే హక్కే లేదు.. సుప్రీం కోర్టులో బీసీ కుల గణనకు వ్యతిరేకం అని బీజేపీ అఫిడవిట్ ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.తెలంగాణలో 13 రోజుల పాటు కులగణన రీ సర్వేలో కూడా ఆశించిన సంఖ్యలో కుటుంబాలు తమ వివరాలు నమోదు చేసుకోలేదు. మొదటిసారి నిర్వహించిన కుల గణన సర్వేలో 3.56 లక్షల కుటుంబాలు వివరాలు నమోదుచేసుకోకుండా మిగిలిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెండో విడత కుల గణనకు తక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. ఇది మమ్మల్ని తక్కువ చేసి చూపారు అనే వాళ్లకు సమాధానమని పేర్కొన్నారు. సర్వే రిజెక్ట్ చేసిన వాళ్ళ కోసం అవకాశం ఇచ్చామని మంత్రి చెప్పారు. బీసీ మేధావులు, సంఘాలు కోరిక మేరకు మళ్ళీ అవకాశం ఇచ్చామన్నారు. మరోవైపు.. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లకు పోస్టులో దరఖాస్తు ఫారం పంపినా దరఖాస్తు చేసుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాళ్ళు జనాభా లెక్కల్లో లేనట్టే.. సర్వేలో పాల్గొనని వాళ్లకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. సాయంత్రం వరకు సర్వే పూర్తి వివరాలు వస్తాయన్నారు. కొందరు అధికారులు ఇండ్లలోకి రానివ్వలేదు.. వారిపై కుక్కలు కూడా వదిలారు.. వీడియోలు బయట పెడతామని పేర్కొన్నారు. బీజేపీ పొత్తున్న ఏపీలో కూడా మైనార్టీ రిజర్వేషన్ అమలులో ఉంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. త్వరలోనే 42 శాతం రిజర్వేషన్ చట్టం.. కేంద్రంలో బాధ్యత తీసుకుని బీజేపీ నేతలు సహకరించాలని తెలిపారు.

## యంగ్ ఇండియా పోలీస్
## స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సిఎం



**హైదరాబాద్,మార్చి1:** యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు
## 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్



**న్యూఢిల్లీ,మార్చి1(:**దేశ రాజధాని ఢిల్లీ లో కాలుష్య నివారణకు చర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసివేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది.

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్ ను విధుల నుండి తొలగించాలి

**భూపలపట్నం రైతు గుఱ్ఱం దేవేందర్ కుటుంబానికి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం 5 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లింపచేయాలి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**కరీంనగర్/చొప్పదండి, మార్చ్ 01**
ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన చొప్పదండి మండలం భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని, ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమా పథకం పరిహారం అందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు బీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమాలో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలుగా ఉందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు. ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా వారు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు ధిక్కెవరని ఆయన ప్రశ్నించారు. బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో అశ్రద్ధ , నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నా రు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆపదలో రైతు కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైత అలాగే వ్యవసాయ శాఖ పనితీరు పట్ల అశ్రద్ధను చూపుతున్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్, గోపు వెంకట్ రెడ్డి, శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో పెరిగిన ఉష్ణోగ్రతలు

**మార్చి నెల 15 వ తేదీ నుండి ఒంటి పూట బడులు ?**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. ఎండలు అధికం కాగా సామాన్య ప్రజానీకం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎండల ధాటికి రోజు వారీ కూలీ పను లకు వెళ్లే కూలీలు, తోపుడుబండ్ల వ్యాపారులు పడుతున్న అవస్థలు ఎక్కువే. అలాగే ఉపాధి హామీ కూలీలు సైతం ఎండల తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. కూలీలకు సమ్మర్ సీజన్ పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలోనే ఉపాధి కూలీలు పని చేసే ప్రాంతాలలో టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర సామాగ్రితో పాటు మజ్జిగను సైతం అందిస్తారని తెలుస్తోంది. అయితే పెరుగుతున్న ఎండల ధాటికి విద్యార్థులు గత కొద్దిరోజులుగా ఒంటి పూట బడులపై ప్రకటన కోసం ఎదురు చూస్తు న్నారు. అందుకే మొత్తం మీద ప్రభుత్వం మార్చి నెల 15 వ తేదీ నుండి ఒంటి పూట బడులను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమై ందని సమాచారం. అలాగే మార్చి 17 నుండి పదవ తరగతిపరీక్షలుఏపీలో ప్రారంభం కానున్నాయి.

# చిలకలూరిపేట రైల్వేలైన్ అంశం అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రైల్వేలైన్ సాధన చిలకలూరి పేట ప్రజల చిరకాల వాంఛ**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
చిలకలూరిపేట ప్రజల ఆకాంక్షల మేర కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శనివారం రైల్వే సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలసి రైల్వేలైన్ అంశాన్ని జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని, కూటమి ప్రభుత్వం రైల్వేలైన్ అంశంపై కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలోనే తాను రైల్వే లైన్ ఏర్పాటు విషయంలో మద్దతు తెలియజేశానని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, పర్యాటక కేంద్రం కొండవీడు మరింతగా అభివృద్ధి జరగ నుందని వెల్లడించారు. విస్తరించే పరిశ్రమలకు, పెరిగే పర్యాటకులకు రైల్వే లైన్ వలన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి, పేట ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ ఏర్పాటుకు సహకరిస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు, పారిశ్రామికవేత్తలు సైతం సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. ఈ అంశంపై ముందడుగు పడాలంటే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వేలైన్ సాధన విషయంలో ముందడుగు పదనుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాల్లూరి బాబురావు, సీపీఐ నాయకురాలు చేరుకుపల్లి నిర్మల, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడపా మోహన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# డోంట్ వర్రీ...వార్ వన్ సైడ్ - గెలుపు మనదే

**సంబరాలకు సిద్ధం కండి... కాంగ్రెస్ శ్రేణులకు విఎన్ఆర్ పిలుపు -గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా**



**కరీంనగర్, మార్చ్ 01**
ఈనెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని.. గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని, కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని.. వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని.. బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను, విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ. ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని.. తాను ఫోన్ లిఫ్ట్ చేయడని... తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని. అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు, కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని, వారందరికీ తాను రుణపడి ఉంటాననిపేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని నడిపించారు.

# పెన్షన్ డబ్బుతో వెల్ఫేర్ సెక్రటరీ పరార్.



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
గురజాల నియోజకవర్గం దాచేపల్లి నగర పంచాయతీలో సచివాలయం -3లో వార్డు వెల్ఫేర్ సెక్రటరీ గా పని చేస్తున్న సంపత్ లక్ష్మీప్రసాద్ పెన్షన్ డబ్బులతో పరారీ అయ్యాడు. ఈ ఘటన శనివారం జరిగింది. 8,43,500 పెన్షన్ డబ్బులు 2, 69,000 ఇతర సర్వీస్ డబ్బులు మొత్తం 11 లక్షల 12, 500 నగదు తో సెక్రటరీ పరారయ్యాడు. లక్ష్మీ ప్రసాద్ డ్రా చేసిన మొత్తం అమౌంట్ 38 లక్షల 14 వేల రూపాయలు గాను ఈ అమౌంట్ ఎనిమిది మందికి ఇవ్వవలసి ఉండగా ఆరు గురికి ఇచ్చి తాను వేరొకరికి ఇవ్వకుండా 11 లక్షల 12,500 రూపాయలతో పరారయ్యాడు .దాచేపల్లి మున్సిపల్ కమిషనర్ అప్పారావు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# -దళిత, ముస్లిం, బలహీన వర్గాల గొంతుక ఎంఐఎం

**పాలకులు ఎవరైనా నిగ్గుదీసి ప్రశ్నించి, బాధితుల పక్షాన పోరాడేది బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఘనంగా ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దారుస్సలాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, మార్చి 01**
ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో, దేశంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని, దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గుదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో గులాం అహ్మద్ హుస్సేన్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ల కృషి ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ విస్తరించిందన్నారు. మహోనియులైన దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలు శ్రమించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, పార్టీని త్యాగాల పునాదులపై నిర్మాణం చేశారన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో ఎంఐఎం పార్టీ 14 రాష్ట్రాల్లో విస్తరించడమే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో 36 డివిజన్లతో పాటు రూరల్ మండలంలో క్షేత్ర స్థాయిలో ఎంఐఎంను గడప గడపకు తీసుకెళ్లి బూత్ స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా శ్రమించి 25 డివిజన్లను కైవసం చేసుకుంటామని, మున్సిపల్ కార్పోరేషన్ పై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామన్నారు. హైదరాబాద్ ప్రజలకు కరీంనగర్ ఎంఐఎం పార్టీ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు గులాం అహ్మద్ హుస్సేన్. దేశంలోని పేద, పీడితుల కు అండగా, పార్లమెంట్లో, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీలలో పాలకుల మెడలు వంచి, గొంతెత్తి నినదించేందుకు, హైదరాబాద్ ప్రజలు అవకాశం కల్పించారూ కాబట్టే, ఆమాత్రం దేశంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైద రాబాద్లో లక్షలాది మెజారిటీతో మరోసారి అసదుద్దీన్ ఒవైసీనీ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం అభ్యర్థులను దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో గెలిపించేందుకు, దళిత, బలహీన వర్గాలు, ముస్లింలు ఒక్కటై, ఎంఐఎంను ఆదరించి అక్కున చేర్చుకొని అండగా నిలవాలని కోరారు. అనంతరం పెద్ద సంఖ్యలో హైదరాబాద్ లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, నాయకులు అలిబాబా, అజర్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, షకిలుద్దీన్, షాకిర్ నహ్దా, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 2న,ఎస్ఎఫ్ఐ నిర్వహించే నల్గొండ జిల్లా స్తాయి 10వ,తరగతి టాలెంట్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోండి



**ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ పిలుపు**

**దామరచర్ల 01మార్చి(న్యూస్ 9)**
నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్తు పాఠశాలలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆవిష్కరించి అనంతరం దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ దామ రచర్ల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ను విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనా త్మకతను వెలికి తీసి, వెన్నుతట్టి విద్యార్థులను ప్రత్సాహిస్తూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు అగ్ర భాగాన నిలబడాలని,త్వరలో మీకు రానున్న వార్షిక పరీక్షలలో ఎలాంటి భయాందోళన ఒత్తుడులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పబ్లిక్ పరీక్షలకు ముందుగా ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ మిమ్మల్ని సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్ట్ ని నిర్వహిస్తున్నతని ఈ టాలెంట్ టెస్ట్ అన్ని మండల కేంద్రాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లలో పాల్గొనే విద్యార్థులు ఈచరవాణి నెంబర్ 994849 4730 ద్వారా సంప్రదించి విద్యార్థుల పేర్లను నమోదు చేసుకోగలరని విద్యార్థులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార్గవ్, సురేష్ ,మణికంఠ,కార్తీక్,మౌనిక,అశ్విని,అఖిల,పూజ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక స్ఫూర్తి కెరటం 'శివలీల'

**ఆమె సేవా కార్యక్రమాలకు అనేక ప్రముఖుల మన్ననలు న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రంజాన్ కిట్ల పంపిణీ అభినందనీయమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వాఖ్యలు ని**



**కనగల్ 01 మార్చి(న్యూస్ 9)**నల్లగొండ జిల్లా కనగల్లు మండలం మరియు గ్రామం కనగల్లుకి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల సామాజిక స్ఫూర్తి కెరటమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్,హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేకప్రజా సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ఆమె ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లిం సోదం సోదరీమణులకు శుభాకాంక్షలు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక పెద కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులను పంపిణీ చేశారని,రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొ ంటున్నారని, నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు పంపిణీ చేస్తున్నారని,ఎముకలు కొరికే మజ్జిగ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను నిర్వర్తిస్తూ ప్రజల పం దాలను పొందుతున్నారని ఆమె సేవా కార్యక్రమాలను గుర్తిం చిన పలు ప్రజా సంఘాలు,సంస్థల ఆధ్వర్యంలో ఆమెను గద్దర్ అవార్డు,సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం),అబ్దుల్ కలాం,సర్దార్ వల్లభభాయ్ పటేల్,పుడమి రత్న,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సామాజిక సేవా రత్న,మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ,ఆదర్శ మహిళా,స్త్రీ శక్తి,సరోజినీ నాయుడు,సావిత్రి బాయ్ పూలే వంటి 100కు పైగా గొప్ప పురస్కారాలతో సత్కరించాయని ఈ సందర్భంగా అన్నారు.కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ,వహీద్, రాజేందర్,న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యుల తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం

## నెహ్రూ యువ కేంద్ర వరంగల్






**ములుగు ప్రతినిధి మార్చి 01**

యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది. ఇరవై ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో ఈ రోజు సందర్శించి , కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి లు కేరళ బృందం పాల్గొన్నారు.ం

## (లోను )పేరట అమాయక ప్రజలను నమ్మిస్తూ మోసం చేస్తున్న ప్రైవేటు బ్యాంకులను మూసివేయాలి

**ములుగు ప్రతినిధి మార్చి 1**




గ్రూపులో లోన్ ఇస్తామని చెప్పి మాయమాటలు చెప్పి రోజు కూలికి పోయే వారిని ఆపి లోన్ ఇస్తామని ఆశ పెట్టి ఐదు రోజులు వాళ్ళ చుట్టూ తిప్పుకొని మీ అకౌంట్లో డబ్బులు పడతాయని చెప్పి ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని స్వీకరించుకొని తీర టైముకు మోసం చేస్తున్నారు సాయంత్రం ఐదు లోపు పడతాయని చెప్పి తీరా టైముకు చేతులె త్తేస్తున్నారు (శాటిను) బ్యాంకు మూసివేయాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ డిమాండ్ చేశారు

## మాదిగఅమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ**



**చిట్యాల మార్చి 01**(చిట్యాల అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరులకునివాళి అర్పించారు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ ఘనత మాదిగ అమరవీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారు ప్రతి సంవత్సరం మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ నేరెళ్ల ఓదెలు మాదిగ పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు. కటుకూరి మొగిలి మాదిగ ప్రధాన కార్యదర్శి ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు గోల్కొండ సురేష్ మాదిగ సీనియర్ నాయకులు పర్లపెల్లి కుమార్ మాదిగ మామిడి లింగయ్య మాదిగ ఎర్రవెల్లి రాజు మాదిగ మరియు నాయకులు పాల్గొని మాదిగ అమరవీరులకునివాళి అర్పించారు

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు నిత్యవసర సరుకుల పంపిణీ

**కరీంనగర్ మార్చ్ 01**

14 డివిజన్లోని కోహినూరు బ్లాంకెట్ హాల్లో శనివారం ముస్లిం పేదలకు కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా 14 డివిజన్ పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరుగుతుంది. వాళ్ల యొక్క దువా నాతో ఉంటుంది దేవుని యొక్క ఆశీర్వాదం నాతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ మరియు ఎటువంటి అవసరం వచ్చిన నేను ఎల్లవేళలా ఆదుకుంటానని కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ అన్నారు. రంజాన్ మాస సందర్భంగా పేదలకు నెల రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులు, 25 కిలోల బియ్యం, చక్కెర, నూనె, మిర్చి పౌడర్, చాయ్ పత్తా, ఉప్పు, పప్పు




దినుసులు మొదలగు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి తన ఉత్తమ సేవా గుణాణ్ణి చాటు కున్నారు.అలాగే ప్రతి సంవత్సరం ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మౌలానా అష్మద్, ఇమామ్ మస్జిద్ ముసల్లం మాట్లాడుతూ రంజాన్ నెల దాన ధర్మాలు చేసే నెల ఈ నెలలో ఎవరైతే అల్లాహ్ ప్రసన్నత కోసం దాన ధర్మాలు చేస్తారో వారికి అల్లాహ్ ఇహ పర లోకాలలో సాఫల్యం కలుగ జేస్తాడని చెప్పారు. అలాగే అబ్దుల్ ఖదీర్, అబ్దుల్ అజీజ్ మరియు అబ్దుల్ బారీ జాకీర్అబ్దుల్ అజీజ్ అక్సా మజీద్ మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ అక్సా మజీద్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ బారీ జాకీర్ అక్సా మజీద్ కమిటీ సభ్యులు. మరియు మరియు మతిన్ అఫ్రోజ్ పూర్ణచందర్ ఇతరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి

# పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి దివ్య

**మార్చి 01 నుంచి నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జార**
**సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్.లను తయారు చేయాలి**
**యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పి.ఆర్.శాఖ కార్యదర్శి**

**కరీంనగర్, మార్చ్ 01 :** ప్రతి దివ్యాంగులకు యూ.డి .ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సద`రం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మా ట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యా ంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం



గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు



ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ శ్రీధర్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు ఎప్పుడు?

## -రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్

**కరీంనగర్, మార్చ్ 01** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయిన ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తానన్న హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుందలాల్ మీసా భవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు పదిహేను వేల రూపాయలు ఇస్తానని అదేవిధంగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ



ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని ఇప్పుడున్న పెన్షన్ను పెంచి 4000 రూపాయలు ఇస్తానని , ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా దాటవేస్తుంది. ఇది నిరుపేదలను వహించడమే అవుతుందని అన్నారు అదేవిధంగా ఉపాధిహామీ కార్మికులకు రావాల్సిన 1000 కోట్ల రూపాయలు కోసం కేంద్ర ప్రభుత్వం పైన ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు నిరుపేదలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్ ఉపాధ్యక్షులు మాతంగి శంకర్ ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమర వీరుల సంస్కరణ సభ జరిగింది ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి.

**మెదక్ మార్చి 1**

ఆదివారం మార్చి 1 న మెదక్ ఐబి లో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ. సమావేశం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తారుగళ్ల బాలరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి డిమాండ్ చేశారు.మెదక్ గెస్ట్ హౌస్ లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాజు-( ఎం ఎస్ ఎఫ్ ) మెదక్ జిల్లా అధ్యక్షులు నాయకులు ఏలూరి సంపత్ కుమార్ మెదక్ మండల చెవిటి గట్టయ్య అధ్యక్షులు ఉపాధ్యక్షులు అనసరం యాదగిరి తుడుము నరసింహులు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు.వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని అన్నారు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా ఎన్నో అనుమా నాలే తప్ప సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సాదాసీదా గా గుర్తించాలని అన్నారు.గ్రూప్ – 1 లో ఉన్న మన్నె ,పంబాల కులాలను గ్రూప్ – 3 లో చేర్చాలని డిమాండ్ చేశారు.గ్రూప్ – 2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని




అన్నారు.అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9% రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12% రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11 రిజర్వేషన్ వస్తాయని అన్నారు.కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను ,హేతుబద్ధతను రాజ్యాంగ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ పాటించలేదని అన్నారు.ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఎస్సీ అనగారి కులాలకు న్యాయం జరిగేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాదిగ ఉపకులాల పక్షాన తగిన చొరవ తీసుకోవాలని కోరారు ఎస్సీ వర్గీకరణను వెంటనే సక్రమంగా ఏలూరి సంపత్ కుమార్ మెదక్ మండల చెవిటి గట్టయ్య అధ్యక్షులు చేపట్టాలని జరిగినటువంటి కుట్రపూ రితమైన లోపాలను పునసమీక్షించాలని డిమాండ్ చేశారు లేకుంటే భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదా మని అన్నారు.అందులో భాగంగా ఎస్సీ వర్గీ కరణ కోసం ఆనాడు ప్రాణాలు అర్పించిన మాదిగ అమర వీ రుల కు ఈరోజు నివాళులర్పించడం బాధాకరమన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అమెరికాలో గోమాతతో గృహ ప్రవేశం



**అమెరికా :**హిందూ సంప్రదాయం ప్రకారం గృహప్రవేశం చేసేటప్పుడు ముహూర్తం దగ్గర నుంచి అన్నీ ఆచారబద్ధంగా నిర్వహిస్తారనే సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా గోమాతతో గృహప్రవేశం చేయిస్తారు. ఈ సమయంలో గోవును ఇంట్లోకి తీసుకెళ్లి ప్రతి గదిలో తిప్పుతూ మంత్రం జపిస్తారు. అనంతరం ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లోకి ప్రవేశిస్తారు.వాస్తవానికి గోమాతను మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తారు. అందువల్ల గృహప్రవేశ సమయంలో గోవును ఇంట్లోకి తీసుకొచ్చే ముందు పసుపు, కుంకుమ రాసి.. బొట్టు పెట్టి, హారతి ఇచ్చి మరీ ఇంట్లోకి ఆహ్వానిస్తారు. ఆ సమయంలో గోవు మూత్రం పోసినా, పేడ వేసినా మరింత శుభకరంగ భావిస్తారు.అయితే ఈ పద్ధతి ఇప్పటికీ పల్లెటూరులో పుష్కలంగా పాటిస్తున్నప్పటికీ.. పట్టణాల్లో మాత్రం ఆచరించలేకపోతున్నారని అంటున్నారు. ప్రధానంగా.. పట్టణపు వాసులు ఎక్కువగా అపార్ట్ మెంట్స్ లో ఉండటం వల్ల.. ఈ విధానం ఆచరించాలని అనుకున్నా ప్రాక్టికల్ గా సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. కొంతమంది కావాలనే లైట్ తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఈ సమయంలో అమెరికాలోని గృహప్రవేశం గోమాతతో చేయించడం గమనార్హం.అవును... ఏ దేశమేగినా ఎందుకాలిడినా సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోకూడదని భావించారో ఏమో కానీ... తాజాగా అమెరికాలోని కాలిఫోర్నియాలో భారతీయ కుటుంబం గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆవుతో నిర్వహించారు.. సంప్రదాయాలను గుర్తుచేశారు. దీంతో.. ఈ విషయం ఆసక్తిగా మారింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.

## వాహనదారులకు బిగ్ అలర్ట్ నేటి నుంచి భారీగా ఫైన్స్!



**హైదరాబాద్ :**ఎవరు ఎన్ని చెప్పినా, ఎన్నిసార్లు చెప్పినా, ఎలా చెప్పినా, ఎంత అవగాహన కల్పిస్తున్నా కొంతమంది వాహనదారులు నిత్యం ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉంటారని అంటారు. పైగా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటాన్ని పలువురు గొప్ప విషయంగా చెప్పుకుని వారి అజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని బయటపెట్టుకుంటారని చెబుతుం టారు.ప్రధనంగా హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్ లో వెళ్లడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్ లకు పాల్పడుతుంటారు. దీనివల్ల వారే కాకుండా ఇతరులను ఇబ్బందికి గురిచేస్తూ ప్రమాదాలకు కారణమవుతుంటారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం నేటి నుంచి కొత్త మోటార్ వెహికల్ చట్టాన్ని అమలు చేసేందుకు రెడీ అయ్యింది!అవును... ట్రాఫిక్ రూల్స్ పై అధికారులు ఎంత అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొంత్మంది వాహనదారులు ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్న సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ డిపార్ట్ మెంట్ అధికారులు కఠినమైన నిబంధనలు తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగా.. కొత్త మోటార్ వెహికల్ చట్టాన్ని అమలుచేయనున్నారు.ఈ నేపథ్యంలోనే వాహదారులకు బిగ్ అలర్ట్ అందించారు. ఇందులో భాగంగా... ఇకపై ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే భారీగా ఫైన్ విధించనున్నారు. ఈ కొత్త యాక్ట్ ప్రకారం ఫైన్స్ భారీగా ఉండనున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో... హెల్మెట్ లేకుండా బైక్ నడిపినా, సీటు బెల్ట్ లేకుండా కారు నడిపినా రూ.1,000 ఫైన్ విధిం చనున్నారు.ఇదే సమయంలో... ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంప్ వంటి వాటికి పాల్ప డితే రూ.1,000 ఫైన్ విధించనున్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 5,000 జరిమానా ఉంటుంది. ఇక ప్రధానంగా.. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినట్లు తేలితే రూ. 10,000 ఫైన్ తో చేస్తామని అధికారులు తెలిపారు.

## ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సీన్.. సభలో బాబాయ్.. గ్యాలరీలో అబ్బాయ్



**అమరావతి :**ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. వార్షిక బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టే సందర్భంగా కేంద్ర మంత్రి అచ్చెన్నా యుడు సందర్శకుల గ్యాలరీలో ఉన్నారు. రామ్మోహన్ నాయుడు ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు బాబాయ్ అవుతారన్న సంగతి తెలిసిందే.వ్యవసాయ మంత్రిగా వ్యవహరిస్తున్న అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. వ్యవసాయ బడ్జెట్ ప్రసంగానని పూర్తి చేసిన తర్వాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు జోక్యం చేసుకుంటూ.. పైన గ్యాలరీలో మీ అబ్బాయి చూస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడికి చెప్పారు.అదే సమయంలో గ్యాలరీలో కూర్చున్న రామ్మోహన్ కూడా స్పీకర్ కు అభివాదం చోటు చేసుకుంది. స్పీకర్ వ్యాఖ్యలకు సభలోని సభ్యులు అందరూ నవ్వులు చిందించారు. అసెంబ్లీ సమావేశం తర్వాత టీడీపీ ఎంపీలు.. ఎమ్మెల్సీల సమావేశం ఉండటంతో దానికి హాజరయ్యేందుకు వీలుగా అసెంబ్లీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ వచ్చారు. పనిలో పనిగా బాబాయ్ వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెడుతున్న వేళలో.. అబ్బాయి గ్యాలరీ నుంచి వీక్షించటం ఆసక్తికరంగా మారింది.

## 8 మంది ఆనవాళ్ల గుర్తింపు దారుణంగా లోపలి పరిస్థితులు!



**హైదరాబాద్ :**ఎస్-ఎల్బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 8 మంది సిబ్బందిని బయటికి తీసేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు వివరాలను మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉందని తెలిపారు.టన్నెల్ వద్ద సహాయక చ్యలను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్లు ఆనవాళ్లు కనిపించిన ప్రదేశంలో తవ్వకాలు జరుగుతున్నట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. 5-8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి వ్యక్తుల ఆనవాళ్లు ఉన్నట్లు రాడార్ సర్వే ద్వారా చేసిన స్కానింగ్‌లో కనిపించాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

టన్నెల్ ప్రమాదంలో షాకింగ్ విషయాలను వెల్లడించిన సింగరేణి సీఎండీ బలరాం!"మరో నలుగురు సిబ్బంది టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని మంత్రి వెల్లడించారు. సహాయక చర్యల్లో మొత్తం 12 విభాగాలు చురుగ్గా పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలపై ఆయన మండిపడ్డారు. పనులు వేగంగా జరగడం లేదని కొందరు విమర్శిస్తున్నారని.. వారికి టన్నెల్ లోపల పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో తెలియట్లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శించేవారు లోపలికి వెళ్లి చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు మంత్రి జూపల్లి. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు అంటున్నారని.. మరి పదేళ్లలో ఎస్ఎల్బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎస్ఎస్ఎల్బీసీని పూర్తి చేసుంటే ఈ ఘటన జరిగివుండేది కాదన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు.

# మీకు జీతాలు మా దయే. ఇంకా ఏడుపెందుకు? ఇంగ్లండ్ పై గవాస్కర్ చెడుగుడు

**ఇంగ్లండ్:**ఫామ్ లో లేని బ్యాట్స్ మెన్ తో బరిలో దిగి.. పదును లేని పేసర్లను నమ్ముకుని ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశలోనే వెనుదిరిగింది ఇంగ్లండ్. ఈ పరాజయాన్ని ఒప్పుకోకుండా.. భారత జట్టుపై ఏడుపు అందుకున్నారు ఆ దేశ మాజీ క్రికెటర్లు. ఇప్పటికే సెమీస్ కు చేరిందన్న అక్కసుతో టీమ్ ఇండియా గురించి ఇంగ్లండ్ మాజీ కెప్టెన్లు నాజర్ హుస్సేన్, మైక్ అథర్టన్ అవాకాలు చెవాకులు పేలుతున్నారు.భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్ లో పర్యటించేందుకు టీమ్ ఇండియాకు కేంద్ర ప్రభుత్వం అనుమతివ్వలేదు. దీంతో భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లో ఏర్పాటు చేశారు. వాస్తవానికి పాకిస్థాన్ పిచ్ లు బ్యాటింగ్ కు అనుకూలంగా ఉన్నాయి. దుబాయ్ పిచ్ కాస్త మందకొడిగా కనిపిస్తోంది. అయితే, ఇంగ్లండ్ టీమ్ పాకిస్థాన్ లోనే విఫలమైంది. టీమ్ ఇండియా మాత్రం దుబాయ్ లోనూ నెగ్గింది. ఇదేమీ పట్టించుకోకుండా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు తమ కడుపులోని కక్షను బయటపెట్టుకుంటున్నారు.ఒకే ప్రదేశంలో ఉంటూ మ్యాచ్ లు ఆడటం భారత్ కు ప్రయోజనకరంగా మారిందంటూ ఇంగ్లండ్ మాజీలు విమర్శలు చేస్తున్నారు. దీంతో భారత క్రికెట్ దిగ్గజం



సునీల్ గావస్కర్ కు చిర్రెత్తింది. ఇలాంటి కామెంట్ల కంటే సొంత జట్టు ప్రదర్శనపై దృష్టిసారిస్తే బాగుంటుందంటూ ఇంగ్లండ్ కు హితవు పలికాడు.ఆస్ట్రేలియాపై 350 పరుగుల భారీ స్కోరు చేసినా, అఫ్ఘాన్ పై 325 పరుగుల టార్గెట్ ను ఛేదించలేక ఇంగ్లండ్ పరాజయం పాలైంది. చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ కు చేరే చాన్స్ కోల్పోయింది. అందుకని ఈ బాధను వేరే జట్లపై నెట్టేందుకు ప్రయత్నించడం సరికాదని గావస్కర్ మండిపడ్డాడు."తొలుత జట్టు లోపాలపై దృష్టిసారించండి. నేను చెప్పే విషయాలను అర్థం చేసుకొనే తెలివి వారికి (హుస్సేన్, అథర్టన్) ఉందనుకుంటున్నా. ఇంగ్లండ్ ఎందుకు అర్హత సాధించలేదో దానిగురించి సమాలోచనలు చేయండి. భారత జట్టుపై ఫోకస్ పెట్టొద్దు. మీ జట్టు ఆటగాళ్లు ఈ ఫలితాన్ని జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నారు. అంచనాలను అందుకోవడంలో విఫలమైనట్లు అనిపిస్తోంది. ఫలితాలపై విశ్లేషణ చేసుకోండి. జట్టును మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోండి" అంటూ ఇంగ్లండ్ కు హితవు పలికాడు గవాస్కర్.దేశం కోసం ఆడేటప్పుడు బాధ్యత కూడా చాలా ఎక్కువగా ఉంటుందని గ్రహించాలని ఇంగ్లండ్ క్రికెటర్లకు హితోపదేశం చేశాడు. అంతేకానీ, భారత్ మీద పడి ఏడవడం ఎందుకని నిందించాడు. అంతర్జాతీయ క్రికెట్ కు భారత్ అందించే సేవలు అద్భుతం అని.. టాలెంట్ పరంగానే కాకుండా ఆర్థికంగానూ వెన్నుదన్నుగా నిలుస్తోందని అన్నాడు. టెలివిజన్, మీడియా హక్కుల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. వారికి దక్కుతోన్న జీతాలు కూడా పరోక్షంగా భారత్ వల్లేనని అర్థం చేసుకోవాలి" చెరిగాడు.

# అదే తీరు.. వెనక్కి తగ్గని ఎమ్మెల్సీ.. కాంగ్రెస్ పై ఘాటు వ్యాఖ్యలు



**అమరావతి :**కాంగ్రెస్ నుంచి తనను సస్పెండ్ చేయడంపై ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పరోక్షంగా స్పందించారు. సస్పెన్షన్ పై ఆయన నేరుగా కామెంట్లు చేయకపోయినా, మల్లన్నకు చెందిన యూట్యూబ్ మీడియా ఓ పాత వీడియో రిలీజ్ చేసింది. ఆ వీడియోనే మల్లన్న స్పందనగా భావిస్తుండటంతో వైరల్ అవుతోంది.కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడగానే ఎమ్మెల్సీ మల్లన్న గతంలో చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ఆయనకు చెందిన యూట్యూబ్ చానల్ లో ఏం పీక్కుంటారో.. పీక్కోండి అని మల్లన్న వ్యాఖ్యానించారు. 'పులి బోనులో నుంచి బయటకు వస్తే ఎట్లా వేటాడుతుందో చూపిస్తారు' అని ఆ వీడియోకు ట్యాగ్ లైన్ తగిలించారు. రాష్ట్రంలోని ఓ సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్లు సంచలనం రేపాయి. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా భావించే కులగణనపైనా వ్యతిరేకంగా మాట్లాడారు. దీంతో ఎమ్మెల్సీకి గత నెల 5న కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం షోకాజ్ నోటీసులు ఇచ్చింది. ఫిబ్రవరి 12లోగా సమాధానం చెప్పాలని అప్పట్లో సూచించింది. అయితే నోటీసులు అందుకోగానే తాను నోటీసులకు రిప్లై ఇవ్వనని మల్లన్న తేల్చిచెప్పారు.

ఇక సస్పెన్షన్ వేటు పడగానే తనకు కాంగ్రెస్ తో అవసరం లేదన్నట్లు ఆయన పాత వీడియోను విడుదల చేశారు. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన తీన్మార్ మల్లన్న చాలా కాలంగా తెలంగాణ రాజకీయాల్లో ఎదగాలని కోరుకుంటున్నారు. గతంలో ఓ సారి స్వతంత్రంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన ఆయన రెండో స్థానంలో నిలిచారు. గత ఏడాది జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసి గెలిచారు. అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రంగా పోరాడిన ఆయనపై పలుమార్లు దాడులు జరిగాయి. తనకు రాజకీయ పార్టీ అండ కావాలని భావించిన తీన్మార్ మల్లన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలలో ఆయన ఇమడలేని పరిస్థితులు ఏర్పడటంతో ఎలాంటి స్టెప్స్ తీసుకుంటారనేది ఆసక్తి రేపుతోంది.కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్ వేటు పడటంతో తీన్మార్ మల్లన్న ఏ పార్టీలో చేరతారనేది ఆసక్తి రేపుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన ఏ పార్టీలో చేరినా ఓ సామాజికవర్గం నేతలు వ్యతిరేకించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దీంతో ఆయనే స్వయంగా ఓ పార్టీని స్థాపించనున్నారనే ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీసీ ఉద్యమానికి తెరలేపి బీసీ నేతగా ఎదగాలని మల్లన్న ఆలోచనగా చెబుతున్నారు. రాష్ట్రంలో 50 శాతం కన్నా ఎక్కువ జనాభా ఉన్న బీసీల ప్రతినిధిగా బీసీల హక్కుల కోసం పోరాడుతానంటూ ఆయన ఇటీవల ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ప్రకారమే బీసీ సదస్సులో ఓ ప్రధాన సామాజికవర్గాన్ని కించపరిచేలా మాట్లాడరనే విమర్శలు ఎదుర్కొన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ చివరి రెడ్డి సీఎం అంటూ వ్యాఖ్యానించి అగ్గిరాజేశారు. ఈ పరిస్థితుల్లో మల్లన్న భవిష్యత్ అడుగులు ఆసక్తికరంగా మారాయి.

# మీనాక్షి.. మీనాక్షి.. కాంగ్రెస్ లో ఇంత సింపుల్ గా ఉన్నారేంటి?

**కాచిగూడ :**ఇటీవల కాలంలో తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పరిణామం ఏమంటే.. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిగా ఉన్న దీపాదాస్ ను తప్పించి ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియమించడం.. దేశంలో పార్టీ నేరుగా అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి కావడంతో కాంగ్రెస్ అధిష్ఠానం చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తూ వస్తోంది. అయితే, కొన్ని కారణాల రీత్యా ఇటీవల నిరసన స్వరాలు పెరుగుతుండడంతో అధిష్ఠానం తక్షణమే దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్ ను పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా పంపింది.తన నియామకం అనంతరం మీనాక్షి తొలిసారిగా శుక్రవారం హైదరాబాద్ వచ్చారు. కాచిగూడ స్టేషన్ లో ఆమెను కొద్ది మంది పార్టీ నేతలు మాత్రమే రిసీవ్ చేసుకున్నారు. దీనికి కారణం.. మీనాక్షి నిరాడంబరతే. శాలువాలు కప్పబోయినా, బొకేలు ఇవ్వాలని చూసినా మీనాక్షి సున్నితంగా వారించడం గమనార్హం. శాలువాలు కప్పినా ఆమె వెంటనే తీసేశారు.

కాంగ్రెస్ అంటేనే కాస్త హడావుడి ఎక్కువ. అధికారంలో ఉన్న రాష్ట్రానికి ఇంచార్జి అంటే ఇంక ఆ నాయకుడి పర్యటనలో హంగామా మామూలుగా ఉండదు. కానీ, మీనాక్షి నటరాజన్ రైల్లో హైదరాబాద్ వచ్చారు. పంజాబీ డ్రెస్సు, హవాయి



చెప్పులు, సాదాసీదా కళ్లజోడుతో చూడగానే ఈమేనా రాష్ట్ర పార్టీ వ్యవహారాలు చూసే నాయకురాలు అనే అనుమానం కలిగింది కూడా.మీనాక్షి అడుగడుగునా గాంధీయిజాన్ని అనుసరిస్తారు. దీనికి తగ్గట్లే ఫ్లెక్సీలు, కటౌట్లతో ఆర్భాటంగా కనిపించే పార్టీ కార్యాలయం గాంధీ భవన్ ను సింపుల్ గా మార్చేశారు.కాగా, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్ యూఐ నుంచి ఎంపీగా ఎగదిగిన మీనాక్షి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బృందంలో కీలక సభ్యురాలు. 51 ఏళ్ల మీనాక్షి అవివాహిత. 1973 జూలై 23న మధ్యప్రదేశ్‌లోని నగ్దాలో జన్మించారు. కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాల మండలి సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితురాలు అయిన మీనాక్షికి రూ.67 లక్షల చరాస్తులున్నాయి. మాజీ ఎంపీ పింఛను డబ్బులే ఇందులో ఎక్కువ. ఎమ్మెస్సీ (బయోకెమిస్ట్రీ) చదివిన మీనాక్షి లా కూడా పూర్తి చేశారు. రచయిత్రి కూడా అయిన ఆమె 'అప్నే అప్నే కురుక్షేత్ర', '1857 భారతీయ పరిపేక్ష' పేరిట రెండు నవలలు రాశారు. సాధారణ జీవితం, పార్టీ పట్ల అంకితభావాన్ని గమనించిన రాహుల్.. 2008లో మీనాక్షిని ఏఐసీసీ కార్యదర్శిగా తన టీమ్ లో చేర్చుకున్నారు. 2009లో మధ్యప్రదేశ్ మండసోర్ ఎంపీ టికెట్ ఇచ్చారు.కాచిగూడ స్టేషన్ లో మీనాక్షిని ప్రొటోకాల్ ప్రకారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్.. రిసీవ్ చేసుకున్నారు. పార్టీ ఏర్పాటు చేసిన కారులో ఆమె దిల్ కుషా గెస్ట్ హౌస్ చేరుకున్నారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత సమావేశంలో మాట్లాడుతూ తన దృష్టిలో పడేందుకు నేతలెవరూ ప్రయత్నాలు చేయొద్దని.. ముఖస్తుతి, ఆర్భాటాలు వద్దని గట్టిగా చెప్పారు. తన కోసం రైల్వే స్టేషన్ కు ఎవరూ రావొద్దని, తన బ్యాగ్ లు మోసే బలం లేకుంటే తానే సాయం అడుగుతానని వ్యాఖ్యానించారు. కార్యకర్తలకు ఏమైనా సమస్యలుంటే తనకు ఫోన్ చేస్తే మాట్లాడతానని చెప్పారు. ఫోన్ లిఫ్ట్ చేయకపోతే.. మిస్డ్ కాల్ చూసుకునైనా తర్వాతైనా మాట్లాడతానని చెప్పారు.

# రెడ్ బుక్ ప్రకారం నడుచుకుంటే.. వైసీపీ నేతలు ఎవరూ మిగలరు!

**అనంతపురం:**వైసీపీ నేత, సినీ నటుడు పోసాని క్రిష్ణమురళి అరెస్టుపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తొలిసారిగా స్పందించారు. అదీ ముఖ్యంగా పోసాని విమర్శలకు వైసీపీలోని ఓ కీలక నేత స్క్రిప్టు ఇచ్చారని రిమాండు రిపోర్టులో పోలీసులు ప్రస్తావి ంచారనే విషయం వెలుగు చూసిన తర్వాత హోంమంత్రి వ్యా ఖ్యలు ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రం మొత్తం మీద పోసానిపై 17 కేసులు నమోదయ్యాయని, తప్పు చేశారని తేలిన తర్వాతే అరెస్టు చేశామన్నారు. కూటమి పాలనలో కక్ష సాధింపులకు స్థానం లేదని చెబుతూనే పోసాని



అరెస్టుపై హోంమంత్రి సంచలన కామెంట్స్ చేశారు.అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఎస్ఐల పాసింగ్ అవుట్ పెరేడులో పాల్గొనేందుకు హోంమంత్రి వచ్చారు. ఆ కార్యక్రమం మీడియాతో మాట్లాడిన హోంమంత్రి అనిత గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలపై ఘాటు విమర్శలు చేశారు. తప్పు చేస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టమని, తప్పుడు పనులు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని హోంమంత్రి స్పష్టం చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడేవారిని తేల్చిచెప్పారు.

# బాబు, పవన్ లను ఓ రేంజ్ లో టీజ్ చేసిన కేఏ పాల్..

**ఆంధ్రప్రదేశ్** :ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి సంచలనంగా మారిన పేరు ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై ఆయన చేసిన కామెంట్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోలో కేఏ పాల్ ఓ రేంజ్‌లో పవన్‌ను ఇమిటేట్ చేస్తూ విమర్శలు గుప్పించారు.-పవన్ పై తీవ్ర వ్యాఖ్యలుకేఏ పాల్ మాట్లాడుతూ "పవన్ కళ్యాణ్.. రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నావ్" అని ఆరోపించారు. ఇటీవల జగన్ పై పవన్ చేసిన ఆరోపణలపై కూడా కేఏ పాల్ స్పందించారు. "రూ.50 మందు రూ.150కి అమ్ముతున్నారని జగన్ మీద పవన్ తమ్ముడు కామెంట్ చేశాడు. కానీ ఇప్పుడు మీరు కల్తీ మందు వాళ్ల కంటే దారుణమైన రేట్లతో అమ్ముతున్నారు" అంటూ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.-30 వేల మంది అమ్మాయిలు మిస్సింగ్!కేఏ



పాల్ తాజాగా పవన్ పాత వ్యాఖ్యలను గుర్తు చేస్తూ మరో సంచలన ఆరోపణ చేశారు. "మా ప్రభుత్వం రాగానే 30 వేల మంది మిస్సింగ్ అయిన అమ్మాయిలను వెతికి తీసుకువస్తామని పవన్ అన్నాడు. కానీ ఇప్పుడు ఆ అమ్మాయిల గురించే అసలు మాట్లాడటం మానేశాడు," అంటూ ఆయన పవన్ నిబద్ధతను ప్రశ్నించారు.

-చంద్రబాబుపై కూడా విమర్శలుకేవలం పవన్‌కే కాకుండా చంద్రబాబుపై కూడా కేఏ పాల్ విమర్శలు గుప్పించారు. "ఖజానా ఖాళీ అయింది అని ఏడుస్తున్నావు, అప్పులు ఉన్నాయని హామీలు ఇచ్చేముందు తెలియదా చంద్రబాబు నాయుడు?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు.కేఏ పాల్ వ్యాఖ్యలతో కూడిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది. ఇది రాజకీయ వర్గాల్లో రచ్చ రేపుతుండగా, పవన్ అభిమానులు మాత్రం కేఏ పాల్‌పై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. మరోవైపు కొందరు నెటిజన్లు మాత్రం కేఏ పాల్ స్టైల్‌ను ఎంజాయ్ చేస్తూ మీమ్స్ వర్షం కురిపిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వేడి రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, కేఏ పాల్ వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. ఆయన భవిష్యత్తులో మరిన్ని సంచలన వ్యాఖ్యలు చేస్తారా? లేక వస్తుందా? అనేది చూడాలి.

# తెలంగాణలో రెండో ఎయిర్ పోర్ట్.. నిజాంల నాటి 'వరంగల్ మామునూర్' కథ

**వరంగల్** :అది నిజాంలు పాలించిన రోజులు.. హైదరాబాద్ లోనే కాదు ఓరుగల్లులోనూ ఓ ఎయిర్ పోర్ట్ ను నిర్మించారు. భారత దేశంతో సహా విదేశాలకు ఇక్కడి నుంచి రాకపోకలు సాగించారు. దీనికో అద్భుతమైన చరిత్ర ముడిపడి ఉంది. కానీ స్వాతంత్ర్యం వచ్చాక ఈ ఎయిర్ పోర్టు మరుగనపడిపోయింది. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ నే ప్రాచుర్యంలోకి వచ్చింది.మామునూర్ ఎయిర్‌పోర్ట్, వరంగల్ సమీపంలో 1930లో స్థాపించబడింది. అప్పట్లో దక్షిణ ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ప్రసిద్ధి పొందింది. సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం, 1981 వరకు విమానాల రాకపోకలతో కళకళలాడింది. చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తన వ్యాపార ప్రయాణాలకు ఈ విమానాశ్రయాన్ని ఉపయోగించేవారు. అలాగే, రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు రాష్ట్ర పర్యటనల సమయంలో ఇక్కడే విమానాల నుంచి దిగేవారు. 1970లో ఇండో-చైనా యుద్ధం



నేపథ్యంలో, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌పై ముప్పు ఉందని భావించి, విమానాల పార్కింగ్ కోసం మామునూర్‌లో పొడవాటి ఎయిర్‌షిప్ (హ్యాంగర్) నిర్మించారు.తాజాగా మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చొరవతో, గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. జీఎంఆర్ సంస్థతో సంప్రదింపులు జరిపి, బోర్డులో ఇవ్వించేందుకు చర్యలు తీసుకున్నారు. కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ ఝా, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌కు లేఖ ద్వారా ఈ అనుమతిని తెలియజేశారు.మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునర్నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ అనుసంధానం, అభివృద్ధికి కీలక ముందడుగుగా నిలిచే అవకాశం ఉంది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు నిలువుటద్దంగా నిలిచింది.

మొత్తం 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల చేయడం ద్వారా ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో మరింత ముందడుగు పడింది.మామునూర్ ఎయిర్‌పోర్ట్ పునర్నిర్మాణం ద్వారా, వరంగల్ , పరిసర ప్రాంతాల అభివృద్ధికి, వాణిజ్య, పర్యాటక రంగాల పురోగతికి సహకారం అందించనుంది.

# డైనింగ్ టేబుల్ మీద కాదు నేల మీద కూర్చొని తింటే ఇన్ని లాభాలు



**హైదరాబాద్** :కాలం మారింది. వసతులకు కొదవ లేని పరిస్థితి. ఊళ్లను పక్కన పెడితే పట్టణాలు.. నగరాల్లోని ప్రతి ఇంట్లోనూ డైనింగ్ టేబుల్ అన్నది కామన్ గా మారింది. ఒకప్పుడు నేల మీద కూర్చొని తినే అలవాటు ఇప్పటితరంలో దాదాపు కనిపించటం లేదు. కొందరు టీవీ ఎదురుగా.. మంచ మీద కూర్చొని ప్లేట్ ను ఒళ్లో పెట్టుకొని తినేస్తుంటారు. డైనింగ్ టేబుల్ ను వదిలేసి నేల మీద కూర్చొని తింటే కలిగే లాభాలు.. ఆరోగ్యానికి చేసే మేలు గురించి తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లుగా నేల మీద కూర్చొని తినే అలవాటు రోజు కాకుండా తరచూ చేయటం చాలామంచిదన్న విషయం మీకు తెలుసా?ఇంతకూ నేల మీద కూర్చొని తింటే కలిగే లాభాల జాబితా పెద్దదే. నేల మీద కూర్చొని తినటం వల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలిగిపోతుంది. ఇలా రోజు కింద కూర్చొని తినటం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్ గా.. బలంగా మారతాయి. నేల మీద కూర్చొని తినే భంగిమ పలు రకాల శారీరక నొప్పుల నుంచి ఉపశమనాన్ని ఇస్తుందని చెబుతారు.తినే పళ్లాన్ని నేల మీద ఉంచి ముందుకు వంగి తినటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎందుకుంటే ముందకు వెనక్కి వెంటవెంటనే చేసే భంగిమలు ఆహారం జీర్ణం కావటానికి అవసరమైన అమ్లాలు శరీరంలో ఉత్పత్తి అవుతాయని చెబుతారు. దీంతో జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా ఉండేందుకు వీలవుతుందని చెబుతారు. అదే సమయంలో శరీరానికి అవసరమైన శక్తి కూడా అందుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడో అంశాన్ని ప్రస్తావించాలి. నడుము నొప్పి.. కీళ్ల నొప్పులు ఉన్న వారు మాత్రం వైద్యుల సలహా.. సూచనలకు అనుగుణంగా ఎలా కూర్చొని తింటే మంచిదని చెబితే దాన్ని ఫాలో కావటం ఉత్తమం.నేల మీద కూర్చొని తినటం ద్వారా బరువు తగ్గే వీలుందన్నది మరో ఆసక్తికర కోణం. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నావా? లేదా? అన్నది తెలియటానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్ అందించే నాడి ఉంటుంది. డైనింగ్ టేబుల్ మీద కూర్చొని తినటం కంటే కింద కూర్చొని తినటం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పని చేస్తుందని.. దీంతో మనకు అవసరమైనంత మాత్రమే తినే వీలుందని చెబుతారు. కింద కూర్చొని తినే అలవాటు తెలీకుండానే ఇంట్లో వారంతా ఒకేసారి కలిసి కూర్చొని తినే అలవాటుకు కారణమవుతుంది. ఇది కుటుంబంలోని సభ్యుల మధ్య బంధాన్ని మరింత పెంచేలా చేస్తుంది. ఇలాంటి ప్రయోజనాల నేపథ్యంలో కింద కూర్చొని తినే అలవాటు షురూ చేసి.

# మరోసారి తండ్రి అయిన మస్క్... రియాక్షన్ ఇదే!

**అమెరికా**:ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో, ట్రంప్ 2.0లో డోజ్ సారథి అయిన ఎలాన్ మస్క్ మరోసారి తండ్రి అయ్యారు. ఇప్పటికే 13 మంది పిల్లలకు తండ్రి అయిన ఎలాన్ మస్క్.. తాజాగా 14వ బేబీకి వెల్ కం చెప్పారు. ఈ సందర్భంగా... న్యూరాలింక్ ఎగ్జిక్యూటివ్, ఎలాన్ మస్క్ భాగస్వామి అయిన షివోన్ జలీస్ కు మగబిడ్డ జన్మించాడు.అవును... ప్రపంచ కుబేరుడు పద్నాలుగోసారి తండ్రయ్యారు! ఈ సందర్భంగా... ఇప్పటికే మస్క్ జలిస్ దంపతులు ముగ్గురు మగ బిడ్డలను కలిగి ఉండగా.. తాజాగా నాలుగో బిడ్డకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా ఈ విషయాలను ఎక్స్ వేదికగా వెల్లడించిన షివోన్ జలీస్... ఈ బిడ్డకు సెల్డాన్ లైకుర్గస్ అని నామకరణం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా.. "మస్క్ తో చర్చించాను.. అందమైన ఆర్కాడియా పుట్టిన రోజు దృష్ట్యా అద్భుతమైన కుమారుడు సెల్టాన్ లైకుర్గస్ గురించి నేరుగా పంచుకోవడం మంచిదని భావించాము" అని ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఇలా షివోన్ జలీస్ ఎక్స్ లో పెట్టిన ఈ పోస్ట్ కు హార్ట్ సింబల్ తో రిప్లై ఇచ్చారు ఎలాన్ మస్క్.కాగా... ఎలాన్ మస్క్ కు ఫిబ్రవరి 14 కు ముందువరకూ 12 మంది సంతానం అనే సంగతి



తెలిసిందే. మస్క్ మొదటి భార్య జస్టిన్ కు జన్మించిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందగా.. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ విధానం ద్వారా ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. వీరిద్దరూ 2008లో విడిపోయారు.ఆ తర్వాత బ్రిటన్ నటి తాలులాహ్ రిలేను మస్క్ వివాహమాడారు. వారికి సంతానం లేదు! ఈ క్రమంలో.. కెనడియన్ గాయని గ్రిమ్స్ తో సంబంధం నడిపారు టెస్లా సీఈఓ! అయితే.. వారికి ముగ్గురు సంతానం కలిగారు. ఈ క్రమంలో... న్యూరాలింక్ లో పనిచేస్తోన్న ఎగ్జిక్యూటివ్ షివోన్ తో మరో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చారు ఎలాన్ మస్క్!అయితే... ఇప్పుడు ఆమె తాజాగా మరో మగ బిడ్డకు జన్మనిచ్చారు! ఈ సందర్భంగా మస్క్ హార్ట్ సింబల్ తో వెల్ కం చెప్పారు. ఈ గ్యాప్ లో ఫిబ్రవరి 15న ఎలాన్ మస్క్ కు సంబంధించి రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ ఓ సంచలన పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా తన బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్ అని సోషల్ మీడియా వేదికగా ఆమె వెల్లడించారు.

తమ బిడ్డ గోప్యత, భద్రత దృష్ట్యా ఈ విషయాన్ని తాను ఇంతకుముందు బహిర్గతం చేయలేదని ఆమె తాజాగా పేర్కొన్నారు. తమ గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆమె తన పోస్టులో కోరారు. దీంతో.. ఆ బిడ్డ నెంబర్ 13 కాగా... తాజాగా జన్మించిన సెల్టాన్ లైకుర్గస్ ను మస్క్ 14వ సంతానంగా పేర్కొంటున్నారు!!

# హెూలీకి కాచిగూడ నుంచి ప్రత్యేక రైళ్లు

**కాచిగూడ** : ఈ నెల 14వ తేదీన హెూలీ. ఈ సందర్భంగా స్వస్థలాలకు బయదులేరి వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే అధికారులు రంగంలోకి దిగారు. కాచిగూడ నుంచి రాజస్థాన్‌కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. మొత్తం నాలుగు ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఈ నెల 11వ తేదీన



తొలి రైలు పట్టాలెక్కనుంది.దీనికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ప్రకటనను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ శ్రీధర్ విడుదల చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 11, 16 తేదీల్లో రాత్రి 11:33 గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరే నంబర్ 07701 ప్రత్యేక రైలు మరుసటి రోజు మధ్యాహ్నం 12:50 నిమిషాలకు మదార్ స్టేషన్‌కు చేరుకుంటుంది.ఈ నెల 13, 18 తేదీల్లో సాయంత్రం 4:05 నిమిషాలకు మదార్ స్టేషన్ నుంచి బయలుదేరే నంబర్ 07702 ప్రత్యేక రైలు మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది. అజ్మీర్ సిటీలో ఉంటుందీ మదార్‌పుర స్టేషన్.

మల్కాజ్‌గిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ముదే?డ్, నాందెడ్, పూర్ణ, వషీం, అకోలా, షెగావ్, మల్కాపూర్, బర్హాన్‌పూర్, ఖండ్వా, రాణి కమలాపతి, సీహెూర్, ఉజ్జయినీ, రత్లాం, జోరా, మందసర్, నీమచ్, చిత్తోడ్‌గఢ్, భిల్వారా, బిజైనగర్, నజీరాబాద్, అజ్మీర్ మీదుగా ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున రాజస్థానీయులు నివసిస్తోన్న విషయం తెలిసిందే. వాళ్లందరి సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. హెూలీ- రాజస్థానీయులకు పెద్ద పండగ. ప్రతి సంవత్సరం వాళ్లు స్వస్థలాలకు వెళ్లి కుటుంబ సభ్యుల మధ్య హెూలీని సంతోషంగా జరుపుకొంటుంటారు.

# కాంగ్రెస్ కీలక నేత పై వేటు మీనాక్షి ఎంట్రీతో



**అమరావతి** :కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం వేళ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. వీటి పైన కాంగ్రెస్ నేతలు సైతం అభ్యంతరం వ్యక్తం చేసారు. ప్రతిపక్షం ఈ వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావన చేసింది. ఈ పరిణామాల పైన పార్టీ క్రమశిక్షణా సంఘం వివరణ కోరింది. ఇక, తాజాగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ గా మీనాక్షి నటరాజన్ ఎంట్రీ ఇస్తూనే కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ ఊహించని నిర్ణయం తీసుకుంది. పార్టీ నుంచి సస్పెం డ్ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో తీన్మార్ మల్లన్నకు ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.ఫిబ్రవరి 12లోపు వివర ణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, ఆయన నుంచి ఎలాంటి వివరణ రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి పేరట ఉత్తర్వులు జారీ అయ్యాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదనని స్పష్టం చేసారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన కుల గణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయింది. మల్లన్న చేసిన వాఖ్యల ను పార్టీ ముఖ్య నేతలు తప్పు బట్టారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పార్టీ స్పష్టం చేసింది. ఇక, ఇప్పుడు తీన్మార్ మల్లన్న వ్యవహారం లో పార్టీ తీసుకున్న నిర్ణయం పైన ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# వాహన రిజిస్ట్రేషన్లు, లైసెన్సుల జారీలో కీలక మార్పులు

**హైదరాబాద్** :వాహన దారులకు గుడ్ న్యూస్. ఇక వాహన రిజిస్ట్రేషన్లు.. లైసెన్సుల కోసం రవాణా శాఖ ఆఫీసుల కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి నుంచే వీటిని పొందేలా కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ పోర్టల్స్ వాహన్ - సారథితో తెలంగాణ ప్రభుత్వం అనుసంధానం అయింది. దీని ద్వారా ఇక మార్చి తొలి వారం నుంచి ఆన్‌లైన్‌లో వాహనాలకు రిజిస్ట్రేషన్లతో పాటుగా లైసెన్సుల జారీ ప్రక్రియ అమల్లోకి రానుంది. ముందుగా స్లాట్ లు బుక్ చేసుకోవటం.. వేచి చూడటం వంటి వాటి నుంచి వాహన దారులకు రిలీఫ్ దక్కనుంది.హైదరాబాద్ కేంద్రంగా ఈ తరహా సేవలు ముందుగా అందుబాటులోకి రానున్నాయి. విడతల వారీ గా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు. తొలి విడతలో సికింద్రాబాద్ తిరుమలగిరి ఆర్టీఏ ఆఫీసులో ఈ సేవలను అందించనున్నారు. క్రమేణా దశల వారీగా అన్ని జిల్లాల్లోని ఆర్టీఏ ఆఫీసు ల్లో సేవలు అందించేందుకు రవాణా శాఖ



ఉన్నతాధికారులు కసర్తతు చేస్తున్నారు. 2016 లో కేంద్ర రవణా శాఖ దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కాకుండా దేశంలోని అన్ని వాహనాలకు సంబ ంధించిన పూర్తి సమాచారాన్ని ఒకేచోట ఉంచేందుకు వీలుగా ఈ పోర్టల్‌ను రూపొం దించింది. రాష్ట్రాల వారీగా అనుసంధానం చేసి ఆన్‌లైన్ విధానం లో సేవలు అందిస్తున్నారు.ఇదయ్యా నీ అసలు రూపం..సోషల్ మీడియా అల్లాడి పోతుంది

ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 'వాహన్' పోర్టల్ ద్వారా వాహనాల రిజిస్ట్రేషన్లు, ఇతర ప్రాంతాలకు వాహనాల బదిలీ, యజమానుల పేరు మార్పు వంటివి ఆన్‌లైన్‌లోనే చేసుకొనేలా వెసులుబాటు కలగనుంది. కొత్తగా వాహనం కొనుగోలు చేస్తే, సంబంధిత షోరూంలోనే రిజిస్ట్రేషన్ చేయించుకో వచ్చు. 'సారథి' పోర్టల్‌తో డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా అందుబాటులోకి తెచ్చారు.గడువు ముగిసిన లైసెన్స్‌ను ఆన్‌లైన్‌లోనే రెన్యూవల్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. దీంతో, లైసెన్సు ల కోసం దూర ప్రాంతాల్లో ఉన్న రవాణా శాఖ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు తాజా నిర్ణయం తీ ఈ ఇబ్బందులు తప్పనున్నాయి. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ఈ తరహా సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# తిరుమలపై కేంద్రం జోక్యం కోరిన టీటీడీ చైర్మన్ లేఖ..!



**తిరుమలు**:పీలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక తిరుమల శ్రీవారి పవిత్ర తకు భంగం వాటిల్లకుండా పలు చర్యలు తీసు కుంటోంది. ఈ మేరకు టీటీడీ బోర్డు ఇప్పటికే పలు తీర్మానాలు చేసింది. అయితే ఇప్పుడు తాజాగా మరో సమస్యకు సంబంధించి జోక్యం చేసుకోవాలని కోరుతూ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కేంద్రానికి లేఖ రాశారు. దీంతో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది.తాజాగా తిరుమల కొండపై నుంచి వరుసగా విమానాలు చక్కర్లు కొడుతున్నాయి. గతంలో ఎప్పటి నుంచో ఇలాగే విమానాలు చక్కర్లు కొడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇది ఆగమశాస్త్రానికి విరుద్ధమంటూ పండితులు, అర్చకులు, భక్తులు గగ్గోలు పెడుతూనే ఉన్నారు. అయినా విమానాల రాకపోకల్ని మాత్రం నియంత్రించలేకపోతున్నారు. ప్రభుత్వాలు జోక్యం కనిపించడం లేదు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అమరావతిలో జడ్జీలు, మంత్రుల ఇళ్లకు అడుగు రూ.10 వేలు ? సర్కార్ క్లారిటీ..!



**అమరావతి :**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో నిర్మాణాల్ని తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో గతంలో వేసిన అంచనాల మేరకు కొన్ని, సవరించిన అంచనాలతో మరికొన్ని నిర్మాణాలకు టెండర్లు పిలిచి వాటిని ఖరారు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఇం దులో భాగంగా జడ్జీలు, మంత్రుల నివాసాలకు భారీ ఎత్తున ఖర్చుపెట్టబోతున్నట్లు ఓ ప్రచారం జరుగుతోంది.అమరావతి రాజధానిలో భవిష్యత్తులో కీలకమైన మంత్రులు, జడ్జీల నివాసాలకు చదరపు అడుగుకు ఏకంగా రూ.10042 ఖర్చు పెట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రపంచ బ్యాంక్ తో పాటు ఏడీబీ నుంచి దాదాపు రూ.15 వేల కోట్ల రుణం రాగానే ఈ నిర్మాణాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్దమవుతున్నట్లు వార్తలొచ్చాయి. దీనిపై మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ తాజాగా స్పందించారు. ఆ వార్తలు నిజం కాదంటూ క్లారిటీ ఇచ్చారు."లక్ష కోట్ల అప్పుకు సిద్దం, ఆశలన్నీ అక్కడే - ఏం జరుగుతోంది.!!"అమరావతి రాజధానిలో జడ్జిలు, మంత్రుల నివాసాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు చేస్తున్నట్లు పూర్తిగా అసత్య ప్రచారం చేస్తున్నారు. వాస్తవంగా చదరపు అడుగుకు రూ.4,382 ఖర్చు చేయాలని ఇంజినీర్ల, నిపుణుల కమిటీ సూచించింది. ఆ సూచనల మేరకే ఖర్చు పెట్టనున్నారు. అసత్య ప్రచారంఅదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఏపీ ప్రభుత్వం ఎక్స్ లో ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. అమరావతి రాజధానిలో జడ్జిలు, మంత్రుల నివాసాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు చేస్తున్నట్లు పూర్తిగా అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం తెలిపింది. వాస్తవంగా చదరపు అడుగుకు రూ.4,382 ఖర్చు చేయాలని ఇంజినీర్ల, నిపుణుల కమిటీ సూచించిందని, ఆ సూచనల మేరకే ఖర్చు పెట్టనున్నారని వెల్లడించింది. అసత్య ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ పోస్టుకు మంత్రి నారాయణ మాట్లాడుతున్న వీడియో కూడా జత చేసింది.

## వంగవీటి రాధాకు కీలక పదవి ఖరారు..

**అమరావతి :**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం 2025-26 పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. సూపర్ సిక్స్ లో రెండు పథకాల అమలుకు కేటాయింపులు చేసింది. ఇటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు పైన కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలోనే ఎమ్మెల్యే కోటా ఎన్నికలు జరుగుతన్నాయి. కూటమి కే అయిదు స్థానాలు దక్కనున్నాయి. అభ్యర్థుల ఖరారు పైన చంద్రబాబు - పవన్ ఇప్పటికే ఒక విడత సమాలోచనలు చేసారు. కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.కొత్త సమీకరణాలుఏపీలో అయిదు ఎమ్మెల్సీ స్థానాలకు కూటమికే దక్కనున్నాయి. అందులో ఒక స్థానం జనసేన నుంచి మెగా బ్రదర్ నాగబాబుకు దాదాపు ఖాయమైంది. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయం లో చంద్రబాబు స్వయంగా నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటామని ప్రకటించారు. అందులో భాగంగా ఇప్పుడు నాగబాబు ఎమ్మెల్సీ కావటం లాంఛనంగానే కనిపిస్తోంది. తమకు ఒక సీటు కేటాయించాలని బీజేపీ నుంచి ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. బీజేపీకి ఒక సీటు



కేటాయిస్తే మిగిలిన మూడు స్థానాలు టీడీపీకి దక్కనున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్సీ సీటు కోసం 2024 ఎన్నిక ల్లో సీట్లు త్యాగం చేసిన నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు."లక్ష కోట్ల అప్పుకు సిద్దం, ఆశలన్నీ అక్కడే - ఏం జరుగుతోంది.!!"రాధాకు ఛాన్స్టీడీపీ నుంచి ఒక ఓసీ, ఒక బీసీ, ఒక ఎస్సీకి సీటు కేటాయించేలా కసరత్తు జరుగుతున్నట్లు సమా చారం. టీడీపీ నుంచి బీసీ కోటాలో బీదా రవిచంద్ర పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మోపిదేవి సైతం రేసులో ఉన్నారు. సీనియర్ నేత, మాజీ మంత్రి యనమలకు అవకాశం లేదని పార్టీ నేతల సమాచారం. ఈ సమయంలోనే విజయవాడ కు చెందిన వంగవీటి రాధాకు ఈ సారి ఎమ్మెల్సీగా ఛాన్స్ దక్కుతుందని తెలుస్తోంది. 2019 ఎన్నిక ల సమయంలో రాధ వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఆ సమయంలోనే రాధాకు ఎమ్మెల్సీ పదవి పైన హామీ దక్కింది. కానీ, ఆ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవటంతో రాధాకు అవకాశం దక్కలేదు.

## ఏపీలో సచివాలయాల్లో మార్పులు మొదలు- క్లస్టర్ల ఏర్పాటు, ఉద్యోగుల విభజన..!

**అమరావతి :**ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో పెను మార్పు. గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో ఉద్యోగుల హేతుబద్ధీకరణ చేసేందుకు కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

ఇందులో భాగంగా అధికారులకు ఏపీ సేవ పోర్టల్ లో సచివాలయ హేతుబద్ధీకరణ వీలుగా ఆప్షన్లు ఇచ్చారు. దీంతో అధికారికంగా ఈ ప్రక్రియ మొదలైనట్లయింది."ఆశా వర్కర్లకు చంద్రబాబు అదిరిపోయే న్యూస్..! త్వరలో ఈ మూడు..?"

రాష్ట్రంలో సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వం ప్రతీ మండల, పట్టణ స్థానిక సంస్థల్లో ఉన్న సచివాలయ విభజన కోసం క్లస్టర్లను ఏర్పాటు చేయబోతున్నారు. ప్రతీ క్లస్టర్ పరిధిలో రెండు సచివాలయాను ఏర్పాటు చేయబోతున్నారు. స్థానికంగా ఉండే జనాభా, పొరుగు సచివాలయానికి ఉండే దూరం ఆధారంగా వీటిని ఏర్పాటు చేస్తారు. అంటే ఇప్పటికే ఉన్న సచివాలయాలను ఆయా క్లస్టర్ల వారీగా విభజిస్తారు. ఏదైనా మండలం లేదా పట్టణ స్థానిక సంస్థ




పరిధిలో ఎక్కువగా సచివాలయాలు ఉంటే 3 వరకూ సదరు క్లస్టర్ కు అనుసంధానం చేయవచ్చు.ఈ మేరకు మండలాల పరిధిలో ఎంపీడీవోలకు గ్రామ సచివాలయాలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో మున్సిపల్ కమిషనర్లకు సచివాలయాల హేతుబద్ధీకరణ కోసం క్లస్టర్ల ఏర్పాటు, వాటికి సచివాలయాల అనుసంధానానికి అధికారాలు ఇచ్చారు. ఈ మేరకు వారు ఏపీ సేవ పోర్టల్ లో లాగిన్ అయి క్లస్టర్లను క్రియేట్ చేయడంతో పాటు తమ పరిధిలో ఉన్న సచివాలయాలను వాటికి అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఇలా ప్రతీ సచివాలయం ఏదో ఒక క్లస్టర్ కు అనుసంధానం అవుతుంది. అలాగే వాటికి మార్పులు చేర్పులు చేసేందుకు కూడా ఆప్షన్లు ఇచ్చారు."'అన్నదాత సుఖీభవ' అమలు వారికే- బడ్జెట్ లో క్లారిట మొత్తంగా ప్రతీ సచివాలయంలో పనిచేసే సెక్రటరీలను మూడు విభాగాలుగా విభజిస్తారు. ఇందులో మల్టీపర్పస్, టెక్నికల్, యాస్పిరేషనల్ విభాగాలు ఉంటాయి. మల్టీపర్పస్ విభాగంలో గ్రామ సచివాలయానికి చెందిన పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీసు ఉంటారు. అలాగే వార్డు సచివాలయంలో అడ్మిషన్ కార్యదర్శి, ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వెల్ఫేర్, డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా పోలీసు ఉంటారు.అలాగే టెక్నికల్ విభాగంలో గ్రామ సచివాలయం నుంచి వీఆర్వో, ఏఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉంటారు. అలాగే వార్డు సచివాలయం నుంచి రెవెన్యూ కార్యదర్శి, హెల్త్ సెక్రటరీ, ప్లానింగ్-రెగ్యులేషన్ సెక్రటరీ, ఎమినిటీస్ సెక్రటరీ, శానిటేషన్ సెక్రటరీ ఉంటారు. మరోవైపు యాస్పిరేషన్ విభాగంలో ఇతర టెక్నాలజీల తాజా డెవలప్మెంట్పై అభిరుచితో సాంకేతిక , సంబంధిత అర్హతలు నియమించబడతారు.

# ఆ విమర్శకే మండలి నుంచి బహిష్కరణ.. ఆర్జేడీ ఎమ్మెల్సీకి సుప్రీం ఊరట

**న్యూఢిల్లీ :**భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది. దీనికి రెండు వైపులా పదును ఉంటుంది. ఈ స్వేచ్ఛ మాత్రమే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ఉంటుంది. అలా అని ఇష్టారాజ్యంగా మాట్లాడటం కూడా సరి కాదు. కానీ.. బిహార్ శాసన మండలిలో ఇటీవల చోటు చేసుకున్న ఒక పరిణామం కొత్త చర్చకు తెర తీయమే కాదు.. ఈ షాకింగ్ ఉదంతంపై సుప్రీం ఇచ్చిన తీర్పు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఆర్జేడీ మండలి సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ పై ఎథిక్స్ కమిటీ బహిష్కరణ వేటు వేయటం షాకింగ్ గా మారింది. ఇంతకూ సదరు సభ్యుడు చేసిన దారుణ వ్యాఖ్యలు ఏమిటి? ఆ విమర్శలకే బహిష్కరణ వేటు వేయాలా? అన్నది ప్రశ్న.



ఇంతకూ సభలో సీఎం నితీశ్ ను ఉద్దేశించి ఈ ఆర్జేడీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యల్లోకి వెళితే..'పాము కుబుసం విడిచినట్టు తరచూ రాజకీయ అభిప్రాయాల్ని మార్చుకోవటం నితీశ్ కు అలవాటు. ఇప్పటికి తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అయినా.. ఎమ్మెల్యేగా ప్రజల నుంచి ఎన్నిక కాలేదు. అధికారమే పరమావధిగా ఒకసారి యూపీఏ.. మరోసారి ఎన్డీయే కూటమితో చెలిమి చేస్తారు. ఆయన పాల్తూరామ్' అంటూ నిప్పుడు చెరిగారు. ఈ వ్యవహారం బిహార్ శాసన మండలిలో గత ఏడాది మార్చిలో చోటు చేసుకుంది.

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. సునీల్ కుమార్ వ్యాఖ్యల్ని తీవ్రంగా పరిగణిస్తూ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు.

తగిన విచారణ చేసిన సదరు కమిటీ ఆయనపై బహిష్కరణ వేటుకు సిపార్సు చేయగా.. కొలువు తీరిన మండలి ఆయన్ను సభ నుంచి బహిష్కరిస్తూ తీర్మానం చేసింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారాన్ని విచారించేందుకు సుప్రీం సానుకూలంగా స్పందించింది. అంతేకాదు.. బహిష్కరణ వేటును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన పిటిషన్ కు స్పందనగా.. తక్షణమే సదరు సభ్యుడ్ని సభలోకి అనుమతించాలని పేర్కొంది.సభలో సభ్యుల అనుచిత ప్రవర్తనకు తగిన శిక్ష ఉండాలే తప్పించి మితిమీరకూడదని స్పష్టం చేసింది. అయితే.. న్యాయస్థానాలకు ఇలా ఆదేశాలు జారీ చేసే పరిధి లేదని ప్రభుత్వ తరపు న్యాయవాది వాదించారు. సునీల్ కుమార్ సింగ్ పిటిషన్ కు అసలు విచారణార్హత లేదని.. 212(1) అధికరణ న్యాయవ్యవస్థ జోక్యం నుంచి తమకు రక్షణ ఇస్తుందని మండలి తరఫు న్యాయవాది వాదించగా.. దీన్నీ సుప్రీం అంగీకరించలేదు. చట్టసభల కార్యకలాపాలు వేరు.. అందులో తీసుకున్న నిర్ణయాలు వేరని స్పష్టం చేసింది. చట్టసభల నిర్ణయాలు వ్యక్తుల ప్రాథమిక హక్కుల్ని ప్రభావితం చేసినప్పుడు వాటిని సమీక్షించే అధికారం కోర్టులకు ఉందని స్పష్టం చేసింది. ఏమైనా.. ప్రజాస్వామ్యంలో చేస్తుందని చెప్పొచ్చు.

# అకౌంట్ లో రూ.7వేల లక్షల కోట్లు... గంటన్నర కుబేరుడి గురించి తెలుసా?

**అమెరికా:**తాజాగా ఓ బ్యాంక్ చేసిన పొరపాటు ఓ వ్యక్తి జీవితంలో ఒక్కసారిగా ఆశలు రేపింది! ఊహించని స్థాయిలో. వేల రూపాయలు జమ కావాల్సిన చోట వేల లక్షల కోట్లు జమ చేసింది. దీంతో సదరు ఖాతాదారుడు క్షణాల్లో బిలియనీర్ గా మారిపోయాడు.. కాకపోతే ఆ హోదా గంటన్నర (90 నిమిషాలు) మాత్రమే ఉండటం గమనార్హం.అవును... 280 డాలర్లు (దాదాపు రూ.24,500) జమ చేయాల్సిన బ్యాంక్ ఖాతాలో ఏకంగా 81 ట్రిలియన్ డాలర్లు (సుమారు రూ.7,081 లక్షల కోట్లు) జమ చేసింది ఓ బ్యాంక్. దీంతో.. ఆ అకౌంట్ హోల్డర్ ఒక్కసారిగా కుబేరుడైపోయాడు. అయితే అతడి హోదా గంటన్నరలోనే మటుమాయమైపోయింది. ఈ ఘటన అమెరికాలోని సిటీ బ్యాంక్ లో జరిగింది.వివరాల్లోకి వెళ్తే... అమెరికాలోని సిటీగ్రూపు ఇన్ కార్పొరేషన్ కు చెందిన సిటీ బ్యాంకు సిబ్బంది గత ఏడాది ఏప్రిల్ లో ఒక పొరపాటు చేసింది. ఇందులో భాగంగా... ఒక కస్టమర్ బ్యాంక్ అకౌంట్ లో 280కి బదులుగా పొరపాటున81 ట్రిలియన్లు జమ చేసింది. అయితే... ఈ తప్పును సదరు ఉద్యోగులు గుర్తించలేకపోయారు.అయితే... ఈ వ్యవహారాన్ని మరో ఉద్యోగి సుమారు 90 నిమిషాల తర్వాత గుర్తించారు. దీంతో.. అధికారులు అప్రమత్తమై సదరు లావాదేవీని "రివర్స్" చేశారు. ఫలితంగా... బ్యాంక్ సొమ్ము తిరిగి భద్రంగా వెనక్కి వచ్చేసింది. దీంతో.. ఉద్యోగులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారని అంటున్నారు.కాగా... లావాదేవీ వైఫల్యాలు, అంటే.. అకౌంట్ లో ఎక్కువ / తక్కువ సొమ్మును పొరపాటున జమ చేయడాన్ని బ్యాంకింగ్ పరిభాషలో "నియర్ మిస్" అంటారని అంటున్నారు. ఈ సమయంలో హెచ్చరించేందుకు డిటెక్టివ్ కంట్రోల్ వ్యవస్థ బ్యాంకుల్లో ఉంటుంది. ఈ క్రమంలో 2024లో సిటీ బ్యాంక్ లో 1 బిలియన్ లేదా అంతకంటే ఎక్కువ 10 నియర్ మిస్




లు చోటు చేసుకున్నాయని అంటున్నారు.వీటిలో ఒకటే గత ఏడాది ఏప్రిల్ లో జరిగిన ఈ రూ.7,081 లక్షల కోట్ల లావాదేవీ అని అంటున్నారు. అయితే.. ఈ విషయాన్ని డిటెక్టివ్ కంట్రోల్ వ్యవస్థ కనిపెట్టినట్లు బ్యాంక్ ప్రతినిధి వెల్లడించారు.

# ఐటీలో కొత్త ట్రెండ్.. జీతం పెరగాలంటే పరీక్ష పాస్ అవ్వాల్సిందే

LTIMindtree

**అమెరికా:**ఉపాధి అవకాశాలకు ఎన్నోరంగాలు ఉన్నప్పటికి ఐటీ ట్రీమ్ కు ఉన్న గ్లామర్ మరే ఉద్యోగాలకు లేదనే చెప్పాలి. పని ఒత్తిడి ఎంత ఉందన్నది పక్కన పెడితే.. కళ్లు చెదిరే జీతం ఐటీ రంగంలో కనిపిస్తూ ఉంటుంది. దీనికి తోడు ఆయా టెక్ కంపెనీలు కల్పించే వసతులు చూసిన ప్రతి ఒక్కరు ఆసూయతో రగిలిపోయేలా చేస్తూ ఉంటుంది. అయితే.. సీత కష్టాలు సీతవి.. పీత కష్టాలు పీతవి అన్నట్లుగా.. పైకి గొప్పగా కనిపించే ఐటీ ఉద్యోగాల్లో ఉండే సవాళ్లు అన్ని ఇన్ని కావు.కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు తమను తాము అప్ గ్రేడ్ చేసుకోవటం.. తమకున్న నైపుణ్యాల్ని మెరుగుపర్చుకోవటం.. ఇందుకోసం వయసుతోనూ.. అనుభవంతోనూ సంబంధం లేకుండా ఆయా కోర్సుల్ని పూర్తి చేయాల్సి రావటం.. కొత్తగా వచ్చే అప్లికేషన్ల మీదా అవగాహనను పెంచుకోవటం తప్పనిసరి. అప్పుడు మాత్రమే ఉద్యోగ జీవితంలో ఎదిగే వీలుంది. ఇదిలా ఉంటే.. ఐటీ ఉద్యోగుల జీతాల పెంపు వ్యవహారంలో మరో కొత్త అంశం ఇప్పుడు ట్రెండ్ గా మారిందంటున్నారు.తాజాగా ఎల్ టీఐ మైండ్ ట్రీ సంస్థ తన ఉద్యోగుల జీతాల పెంపునకు కొత్త మెలిక పెట్టింది. అదేమంటే.. తమ దగ్గర పని చేసే మేనేజర్ స్థాయి ఉద్యోగుల వేతన పెంపును సామర్థ్య పరీక్షఉత్తీర్ణతను లింకు పెట్టింది. కంపెనీ వార్షిక అప్రైజల్ కసరత్తులో భాగమైన ఇదంతా ఎందుకన్న దానిపై సంస్థ స్పష్టత ఇస్తోంది. తమ పాత్రల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలు.. కొత్త టెక్నాలజీల అవగాహన ఉండాలన్న ఉద్దేశంతోనే ఇదంతా చేస్తున్నట్లు పేర్కొంటున్నారు.మిడిల్.. సీనియర్ లెవల్ మేనేజర్లకు తప్పనిసరిగా నిర్వహించే ఈ పోటీ పరీక్షలో కోడింగ్.. మ్యాథ్స్.. ప్రాబ్లమ్ సాల్వింగ్ ఎబిలిటీస్ తో సహా పలు నైపుణ్యాలను అంచనా వేస్తారు. టీంలను లీడ్ చేసే విషయంలోనూ.. సంస్థ ఎదుగుదలకు అవసరమైన సాంకేతిక.. నిర్వహణ సామర్థ్యాల్ని అంచనా వేసేందుకు వీలుగా ఈ టెస్టును రూపొందించినట్లు చెబుతున్నారు. నాలుగేళ్ల కంటే ఎక్కువ అనుభవం ఉన్న వారికి ఈ పరీక్షలు నిర్వహించి.. దాని ఫలితాల ఆధారంగా జీతాల పెంపు ఉంటుందని చెబుతున్నారు.ఈ తరహా నిర్ణయం తీసుకున్న మొదటి భారత ఐటీ సంస్థగా ఎల్ టీఐ మైండ్ ట్రీ గా చెబుతున్నారు. పని తీరులో మదింపు.. నైపుణ్యాల ఆధారంగా వ్యవహరించే ఈ ప్రక్రియకు మిగిలిన కంపెనీలు అనుసరించినా ఆశ్చర్యం లేదంటున్నారు. అదే జరిగితే ఉద్యోగుల్లో మరింత ఒత్తిడిని పెంచుతుందని చెబుతున్నారు.

# 124 ఏళ్ల రికార్డు బద్దలు.. ఈ ఫిబ్రవరి చాలా హాట్

**హైదరాబాద్ :**గతానికి భిన్నంగా ఈ ఏడాది ఆరంభం నుంచే ఎండలు ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల విషయానికే వస్తే.. సంక్రాంతి సందర్భంగా వాతావరణం చల్లగా ఉంటుంది. అందుకు భిన్నంగా ఈసారి సంక్రాంతి వేళకే ఎండ తీవ్రత అందరికి అనుభవంలోకి వచ్చిన పరిస్థితి. సంక్రాంతితో మొదలైన హీట్.. రోజు రోజుకు పెరగటమే కానీ తగ్గట్లేదు. ఈ కారణంతో ఫిబ్రవరిలో రోటీన్ కు భిన్నమైన వాతావరణం నెలకొందన్న అభిప్రాయం నెలకొంది.ఈ వాదనకు బలం చేకూరేలా గణాంకాలు వెలువడ్డాయి. శివరాత్రి తర్వాత నుంచి మొదలయ్యే వేసవికి భిన్నంగా ఈ ఏడాది ఇప్పటికే వేడి తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ కారణంగానే 124 ఏళ్ల నాటి రికార్డులు బద్ధలు కొట్టాయి. 124 ఏళ్లలో అత్యంత వేడి నెలగా ఈ ఫిబ్రవరి నిలిచింది. దీంతో కొత్త రికార్డు నమోదైంది. గత నెలలో సగటు



22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.1901 తర్వాత ఫిబ్రవరిలో ఈ స్థాయి సగటు నమోదు కావటం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. చరిత్రలోనే తొలిసారి ఈ ఫిబ్రవరిలో దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఏకంగా 15 డిగ్రీలకు పైనే నమోదై సరికొత్త రికార్డుల్ని క్రియేట్ చేశాయి. సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతల విషయంలోనూ 2023 ఫిబ్రవరి రికార్డుల్ని సైతం దాదాపు అధిగమించిన పరిస్థితి. పర్యావరణ మార్పుల తాలుకూ విపరిణామాలకు ఈ ఉష్ణో ధోరణులు తాజా నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు.గడిచిన రెండు దశాబ్దాల్లో అత్యంత వేడి దశాబ్దాలుగా రికార్డుల్ని క్రియేట్ చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. వరుణుడు కరుణిస్తే తప్పించి.. రానున్న మూడు నెలల ఎండ తీవ్రత ఎక్కువ ఖాయమని. ప్రజలు ఇబ్బందులు ఖాయమన్న అంచనాను చేస్తున్నారు.

# ప్రతిభ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**
**కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులుమంచి ఫలితాలు సాధించవచ్చు**



**మిర్యాలగూడ డివిజన్ మార్చి 01**
:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 02 నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక బక్కల వాడి హైస్కూల్ లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు ధర్నాలు ఆందోళనలు, బంద్ లు కాకుండా పదో తరగతి విద్యార్థులకు మొదటిసారి రాసే కామన్ ఎగ్జామ్ కు విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినం దనీయమన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇప్పటివరకు ఎంత చదివాము, ఇంకా ఎంత కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరెందుకు కృషి చేయాలని, ఇలాంటి ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఒక ప్రాక్టీస్ లాగా ఉపయోగప డుతుందని అన్నారు. భవిష్యత్తులో జరిగే పదో తరగతి విద్యార్థుల కామన్ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలని, కష్టపడి రాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలవాలంటే బాగా చదివి ఉన్నత స్థానంలో ఎదిగినప్పుడే విద్యార్థులు చదివిన చదువుకు ఫలితం ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ యొక్క పరీక్షను ప్రభుత్వ - ప్రైవేటు విద్యార్థులు హాజరై జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను విజయవంతం చేయాలనికోరారు. ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ని అభినందించారు.

అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పదో తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసెందుకు ఈ పరీక్షను ఉపయోగ పడుతుందని అన్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాల్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థులు 30 రూపాయల ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. సంప్రదించాల్సిన నెంబర్లు 7730005726, 9182865288

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్నాటి శీను,నెహ్రూ కే శ్రీనివాస్, సైదా నాయక్,నజీర్, నాయకులు అఖిల్,బన్నీ, వెంకటేష్, న్యూ మాన్ విద్యార్థులు నందిని, పూజ హిమ బిందు,శ్రీవాణి, గణేష్, వర్షిత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ పైచేసిన అనుచిత వాఖ్యలు సరికాదు

**ఆర్ ఎస్పీ ప్రవీణకుమార్ బ్రాండ్.కొనప్పా నీవు ఒకఅవకాశ వాది మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఖబర్దార్,అంటూ హెచ్చరించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సారయ్య**

**బెజ్జూరు మార్చి 01 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో బెజ్జుర్ మండలం కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సారయ్య ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ గడిచిన వారం రోజుల నుండి మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప పెట్టిన ప్రెస్ మీట్ లో మా ప్రియతమ నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మీద అనుచిత వాక్యాలు చేస్తూ, దుర్భాషలడిన కొనప్పా మీరు అధికారం కొల్పోయినందుకా, లేక వయసు పైబడినందుకా దేనికోసం మీరు ఇంత దీన స్థితికి వెల్లి, మతిస్థిమితం లేనట్టు మాట్లాడుతున్నారు.పార్టీ లు మారుతూ పబ్బం కట్టుకుంటూ వలసవచ్చిన నీకు ఇంత పౌరుషం ఉంటే మేము తెలంగాణ ముద్దు బిడ్డలం, మేము తలుచుకుంటే మీ పరిస్థితి ఏందీ? ఆలోచనతో ముందుకు సాగు లేదా, తాడోపేడో ఆర్ ఎస్పీ ప్రవీణ కుమార్ ఏంటో తడాక సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో చూపిస్తాము.నీ సత్తా ఏందో తెలుస్తుంది. వారం నుండి ఓపిక పట్టినం కోనేరు కోనప్ప ఇక ఓపిక నశిస్తే సహనం కోల్పోతే మేము తెలంగాణ బిడ్డలం ఒక్కటైతే నివ్వు



వచ్చిన దారి వెళ్ళవలసింది. సిర్పూర్ తాలూకాలో మీ ఓట్లు యెన్ని? మాతో ఇకనుండి పెట్టుకోకు ఖబర్దార్ అంటూ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సారయ్య, నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మా ఆర్ ఎస్ ప్రవీణకుమార్ పై తప్పుడు ప్రచారాలు, అసత్య ఆరోపణలు మానీ, దమ్ముంటే ఎలక్షన్ లలో ఇండిపెండెంట్ పెట్టుకుంటావా, జిత్తుల మారి నక్కలాగా ఆశా కోసం, పదవుల కోసం పాకులడుతావో నీ ఇష్టం, కానీ మా నాయకుని జోలికి వస్తే పుట్టగతులు ఉండవు, అంటూ హెచ్చరించారు. నీవు కౌటాల మండలంలో 1000 మంది కార్యకర్తలతో సమావేశ ము చేసినప్పుడే నీ బలహీనత ఏమిటి అన్నది కార్యకర్తలకు తెల్సింది. మమ్ములను బానిసలుగా ఉంచుతుసంపడించి దోచిపెట్టుకొని పలు రకాల ,పేరట పబ్బం గడుపుతున్న మమ్ములను ఏదుగకుండా బలహీన స్థితిలో ఉంచుతూ, అరాచకాలు, దౌర్జన్యాలు, రౌడీజం సృష్టిసూ భూక్రమ, బుకబ్జా, అక్రమ ఇండ్ల నిర్మాణాలు, ఇటువంటి వారికి పొత్సహిస్తూ, మమ్ములను పిచ్చోలుగా తయారు చేసి నేను గొప్పోన్ని అని చెప్తున్నా 3సార్లు గెలుచ్చిన వారికి ధన్యవాదాలు, ఇకనైనా సిర్పూర్ తాలూకా అభివృద్ధి పైదుష్టి సరించి పేదోళ్లకు అన్యాయం ఎవ్వరు చేసిన్నారోప్రజలకు తెలుసు, కాబట్టే ఈసారి ఓటుతో బుద్ధి చేప్పారు, ఇకనైనా మేల్కొని ఆర్ ఎస్ పి ప్రవీణ్కుమార్ పై అసత్య ఆరోపణలు మానుకో, తాలూకా ఎవరి అడ్డా కాదు. అందరిదీ తెలంగాణ అమర వీరుల సాక్షిగా ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చింది. సిర్పూర్ తాలూకా ఉద్యమకారులను అనిచి వేసి స్వర్తపారుల కు పబ్బం కట్టావు. నిన్ను నమ్మే పరిస్థితీలో లేరు. గతం లో ఎస్పీయం గ్రౌండులో బహిరంగ సభలో కేసి ఆర్ ఆంధ్రవాళ్ళను నమ్మాదు, పెద్దమోసగాళ్లు అని లక్షలు మందిలో చెప్పారు. దురదుష్టం సమ్మయ్య ఓడిపోయి నీకు ప్రాణబిక్ష పెట్టినారు. నమ్మకంతో బి ఆర్ ఎస్ లో జాయిన్ అయి నమ్ముకున్న పార్టీని మోసం చేసి సంపాదించుకున్నావు. మళ్ళీ ఓడిపోయిన తర్వాత పదవులకోసం పాకులాడుతూ నానా రకాల దుర్భశాలాడుతున్నవు,జాగ్రత్త.ఈకార్యక్రమంలో బిఆ రఎస్ పార్టీ బెజ్జూర్ మండల అధ్యక్షులు సారయ్య, ఆర్ ఎస్ పి అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు

**గుర్రంపోడు : ఫిబ్రవరి 1**
:నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల సామాజిక స్ఫూర్తి కెరటమని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కోట్లు పంపిణీ చేస్తున్న కంబాల శివలీలకు హార్థిక ధన్యవాదములు తెలిపారు. రంజాన్ కోట్ల పంపిణీ కార్యక్రమ నిర్వహణ కోసం కంబాల



శివలీల తో పాటు సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి- ఆర్ఎంపీ, డాక్టర్ సిహెచ్ లక్ష్మీబాయి, బండమీది పరమేశ్వరి, బాల మాధవి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. కాగా, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల. ..కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండుటెండల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు, సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం), అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ ఫూలే వంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ,వహీద్, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండలంలో పలువురిని పరామర్శించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట: 1 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో పలువురని పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఇందులో భాగంగా చెన్నారా వుపేట మండలంలోని జీడిగడ్డ తండా మాజీ సర్పంచ్ బానోత్ లాల్ తల్లి భాను చిన్ని ఇటీవలే మృతి చెందగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లింగాపురం గ్రామంలో ఇటీవల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తిక్కా కళ్యాణ్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఉప్పరపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి విజయేందర్ రెడ్డి మరియు చెన్నారావుపేట మండలం సోషల్ మీడియా కార్యకర్త పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కారణంగా వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ చింతకింది వంశీ, ఉప్పరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మండల యూత్ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోడి సాంఘిక స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో చెరువు కట్టలపై ఉన్న ముళ్ల పొదలు తొలగింపు



**చెన్నారావుపేట: 1 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ వారి సూచనల మేరకు లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట (బతుకమ్మ చెరువు) కట్ట ఇరువైపులా ఉన్న ముళ్లపోదలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలామ్స్ పౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా లోడీ సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి, ఎన్.వీరబాబు హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ: రైతుల సంక్షేమానికై మా సంస్థను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా మా సంస్థ ద్వారా పంట కాలువలను, చెరువు కట్టలను శుభ్రం చేయడం జరుగుతుందని అన్నారు, అదేవిధంగా రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని, దాని ద్వారా ప్రజలకు పౌష్టికాహారం లభిస్తుందని, పర్యావరణాన్ని రక్షించవచ్చని, రైతులకు వారు సూచించారు, రైతుల అభివృద్ధి కోసం మా సంస్థ ఎల్లవేళల కృషి చేస్తుందని వారు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లోడి సంస్థ మండల కోఆర్డినేటర్ జనగాం రమేష్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాష మియా, గ్రామ పెద్దలు వట్టే తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉడుగుల వెంకటేశ్వర్లు, మంద యాకన్న, ఆకుల రాజన్న, కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి పెల్లి ప్రభాకర్, గుల్లపల్లి స్వామి, కుక్కల సతీష్, రాజన్న, గుల్లపల్లి వెంకన్న, కసర బోయిన కట్టయ్య, రాజకుమార్, తోటకూరి కోటి, ఎండి యాకూబ్,రహీం, ఆకుల ముత్యాలు, బుంబత్తుల రాజు, కుక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంజీవిని.. రోజూ ఉదయాన్నే ఈ ఆకులు ఐదు తింటే సర్వరోగాలు మాయం..!

ప్రకృతి మనకు అందించిన గొప్ప వరాలలో వేప ఒకటి. వేప చెట్టులోని ప్రతి భాగం – ఆకులు, పువ్వులు, బెరడు, విత్తనాలు – ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా వేప ఆకులను ఆయుర్వేదంలో వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. నేటి ఆధునిక కాలంలో కూడా, వేప ఆకుల ప్రాముఖ్యత ఏ మాత్రం తగ్గలేదు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో 5 వేప ఆకులను నమలడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.పురాతన కాలం నుండి ఆరోగ్య సంజీవని:వేప చెట్టును "అరిష్ట" అని కూడా పిలుస్తారు, దీని అర్థం సంస్కృతంలో "సమస్త రోగాలను నివారించేది". పురాతన కాలం నుండి, వేప ఆకులను ఆయుర్వేద వైద్యంలో



విరివిగా ఉపయోగిస్తున్నారు. చర్మ సమస్యల నుండి జీర్ణ సంబంధిత వ్యాధుల వరకు, వేప అనేక రకాల అనారోగ్యాలను నయం చేయడంలో సహాయపడుతుంది.ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల కలిగే ప్రయోజనాలు మరింత ఎక్కువ. ఎందుకంటే, రాత్రంతా ఉపవాసం ఉన్న తర్వాత, మన శరీరం పోషకాలను గ్రహించడానికి సిద్ధంగా ఉంటుంది. వేప ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీబ్యాక్టీరియల్, యాంటీవైరల్ గుణాలు నేరుగా శరీరానికి అందుతాయి.మధుమేహం నియంత్రణ:వేప ఆకుల్లోని యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి, గ్లూకోజ్ స్థాయిలను తగ్గించవచ్చు. వేప ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, అంటువ్యాధులు, ఇతర వ్యాధుల నుండి రక్షిస్తాయి.చర్మ సౌందర్యం:వేప ఆకులు చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలు, మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. వేప ఆకుల్లోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు చర్మంపై ఉండే బ్యాక్టీరియాను నాశనం చేసి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో వేప ఆకులను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

# అందమైన విషం .. పచ్చబొట్టుతో హెచ్ఐవీ, హెపటైటిస్ ముప్పు..

పచ్చబొట్టు.. ఈ మాట వినగానే గుర్తొచ్చేది శరీరంపై అందంగా కనిపించే రంగురంగుల చిత్రాలు. ఇప్పుడు యువతలో ఇదొక ఫ్యాషన్‌గా మారిపోయింది. అయితే, ఈ సరదా వెనుక దాగి ఉన్న ప్రమాదాల గురించి ఎంతమందికి తెలుసు? తాజాగా కర్ణాటక ప్రభుత్వం వెల్లడించిన విషయాలు వింటే పచ్చబొట్టు వేయించుకోవాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.హెచ్ఐవీ, హెపటైటిస్.. పచ్చబొట్టుతో ప్రమాదం!కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపిన వివరాల ప్రకారం, రోడ్డు పక్కన అపరిశుభ్రమైన వాతావరణంలో వేసే పచ్చబొట్ల వల్ల హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. నాసిరకం రసాయనాలు కలిపిన పచ్చ ద్రావణం చర్మ పొరల్లోకి, నరాల్లోకి చేరి అనేక రోగాలకు కారణమవుతోందని ఆయన హెచ్చరించారు.పచ్చబొట్టు వేసేటప్పుడు ఉపయోగించే సిరాలో ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నాయని ఆరోగ్య నిపుణులు గుర్తించారు. చర్మంపై మెరుపు కోసం వాడే కొన్ని రకాల రసాయనాలు, రింగర్ లాక్టేట్ ద్రావణాలు శరీరానికి హాని చేస్తున్నట్లు తేలింది. కర్ణాటకలో పరీక్షించిన 246 రింగర్ లాక్టేట్ బ్యాచ్‌లలో 113 నమూనాలు



వినియోగానికి పనికిరావని తేలడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.అసలేంటీ రింగర్ లాక్టేట్?రింగర్ లాక్టేట్ అనేది సాధారణంగా సెలైన్ రూపంలో వాడే ద్రావణం. వైద్య అవసరాల కోసం వినియోగించే ఈ ద్రావణాన్ని పచ్చబొట్టు సిరాలో కలుపుతున్నారు. అయితే, నాణ్యత లేని రింగర్ లాక్టేట్ ద్రావణాల వల్ల చర్మ సంబంధిత సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు.ప్రభుత్వం ఏం చేస్తోంది?ఈ ప్రమాదాలను గుర్తించిన కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. రింగర్ లాక్టేట్ తయారు చేస్తున్న ఫార్మాస్యూటికల్స్ సంస్థలపై కేసులు నమోదు చేసింది. టాటూ ఇంక్‌లో ప్రమాదకర రసాయనాలను కలపకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.పచ్చబొట్టు వేయించుకునే ముందు ఏం చేయాలి?పచ్చబొట్టు వేయించుకోవాలనుకుంటే, ఖచ్చితంగా లైసెన్స్ కలిగిన, నాణ్యమైన ప్రమాణాలు పాటించే స్టూడియోలను ఎంచుకోండి. స్టూడియోలో పరిశుభ్రత ఎలా ఉందో గమనించండి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రమాదంలో పెంచికల్ దిన్నే చెరువు అలుగు బ్రిడ్జి



**నేరేడుచర్ల : మార్చి 01,** : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె గ్రామం నుండి సోమారం గ్రామానికి వెళ్లే మెయిన్ రహదారిలో పెంచికల్ దిన్నె అలుగు బ్రిడ్జి ఉన్నది.ఇది కొంత కాలం క్రితం రెండు చోట్ల బ్రిడ్జి కుంగిపోవడం జరిగింది. ఈ బ్రిడ్జి మీదుగా మిర్యాలగూడ నుండి సూర్యపేట వెళ్లే బస్సు రోజు రెండుసార్లు వెళ్తుంది. బస్సులో వెళ్లే ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయభయంగా ప్రయాణిస్తున్నారు. అదేవిధంగా అటు ఇటు వెళ్లే వాహనాలు రెండు ఒకే సైడ్ రావడం, సోమారం గ్రామానికి వెళ్లే మార్గంలో మూలమలుపు ఉండటం వలన వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు బ్రిడ్జికి మరమ్మత్తులు లేదా పునర్మించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలుజిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : మార్చి 01,** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి మార్చి 01 వ తేదీ నుండి మార్చి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారు ఈ రోజు ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణకై ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఘన నివాళులు



**హుజూర్నగర్ :మార్చి 01,** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యా లయం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ మండల అధ్యక్షుడు మేరిగ మట్టపల్లి మాదిగ అధ్యక్షతన, మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ హాజరై అమరులఆత్మకు శాంతి చేకూరాలని ఐదు నిమిషాలు మౌనం పాటించి, అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ పోరులో అసువులు బాసిన అమరవీరులు ఉద్యమానికి అందించినటువంటి సేవను గుర్తు చేసుకున్నారు.వారి ప్రాణ త్యాగాల వల్ల ఆగస్టు ఒకటవ తారీఖున సుప్రీంకోర్టు తీర్పురావటం, షమీ అత్తర్ ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ ఇవ్వడం,
ఇచ్చిన రిపోర్టులో లోపాలు ఉండటం వలన ఫిబ్రవరి 10వ తారీఖున జరగవలసిన వర్గీకరణ వాయిదా వేసి మార్చి 10 తారీకు లోపాలు లేనటువంటి వర్గీకరణను ప్రవేశపెట్టాలని, అప్పుడే ఎస్సీల్లో ఉండబడే అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ బాలాజీ పవర్,ఎం జె ఎఫ్ హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, సూర్యాపేట జిల్లా ఎంజెఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, హుజుర్ నగర్ మండలం ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చడపంగు విజయ్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు పేరుపంగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం

**10 వ తర్గతి విద్యార్థులకు వీడ్కోలు పలికిన 9వ తర్గతి విద్యార్థులు**





**సంగారెడ్డి,కంగ్టి,మార్చ్ 01 :**సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చదువుల తల్లి సరస్వతీ మాత ప్రతిమను ప్రత్యేకంగా పూజించి దీపారాధనతో పదవ తర్గతి విద్యార్థులకు తొమ్మిదవ తర్గతి విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి ఎండి రహీమొ ద్దీన్, మాట్లా డుతూ పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలి మెట్టు అని క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుంచి నేర్చుకోవాలని పది పాయింట్లతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని,లక్ష సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు .అలాగే తల్లిదండ్రుల ఆశాజ్యోతి విద్యార్థులేనని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్య నాట్య సాంస్కృతిక కార్యక్ర్మాలు ఆకర్షణీయంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# డాక్టరేట్ పూర్తిచేసిన మౌనిక వెల్లువెత్తిన అభినందనలు



**కుప్పం : మార్చ్ 01, :**అత్యు న్నత చదువు ఎంబి బి ఎస్ చదివి డాక్టరేట్ పొందిన మౌనికను పలువురు అభినందించారు. కడప ప్రభుత్వ మెడికల్ కళా శాలలో విద్యను అభ్యసించిన మౌనిక కుప్పం మున్సిపల్ పరిధిలోని నేతాజీ రోడ్ లో నివాసం ఉంటున్న రాజా దంపతులకు కుమార్తె. మౌనిక చిన్నతనం నుండే విద్యాభ్యాసం పట్ల మొగ్గుచూపి ఉత్తమ విద్యార్థిగా ఎదిగారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్య సించిన విద్యార్థి ఒక అత్యున్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన సందర్భంగా కుప్పంలో కుటుంబ సభ్యులు, బంధువులు అభినందనలు తెలిపారు.

# యూనివర్సల్ సమాజ "సేవకుడు" యోగా మాస్టర్ డాక్టర్ పారంగీ రవి




**హైదరాబాద్ : మార్చి 01, :**ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఎన్ జి ఓ లు అనగా ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవి అని అన్నారు యోగా మాస్టర్ డాక్టర్ పేరంగి రవి. ప్రపంచ ఎన్ జి ఓ ల దినోత్సవం సంధర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత ట్యూషన్ సెంటర్ మరియు ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్న యూనివర్సల్ యోగా మాస్టర్ , "ఏ వన్ చారిటబుల్ ట్రస్ట్" ( స్వచ్ఛంధ సంస్థ) హైదరాబాదు జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పరంగి రవి తన ట్యూషన్ సర్వీసెస్ సెంటర్ లో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి ధనలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు చెప్పి తన సేవా గుణాన్ని కనాపరిచారు. ఆ తరువాత ఆమె పిల్లలతో ప్రేమ పూర్వకంగా మాట్లాడి తిను బండారాలను పిల్లలకు పంచారు. అంతే కాకుండా జీవితంలో కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మీరు కూడా సమాజానికి గణనీయంగా స్వచ్ఛంధ సంస్థల రూపంలో సేవ చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు కూడా పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధం అవుతున్న కార్మికులు



**హుజూర్నగర్ : మార్చి 1,** గతంలో కార్మికులు సాధించుకున్న ఉన్న వేతనం పై నెలకి 2550-00 కంటే ఎక్కువ పెంచాలని, అంతకు తగ్గితే సమ్మె చేయాలని రైస్ మిల్లు కార్మికులు ఐక్య కార్యాచరణ నిర్ణయం తీసుకుంటానికి సమాయత్తం అవుతున్నారని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విలేఖరులకు తెలిపినారు.హుజూర్ నగర్ రైస్ మిల్లరు భవనలో జరిగిన చర్చల్లో ఉన్న వేతనంపై నెలకి 2000/బిరూ,లు పెంచుతామని అనడంతో కార్మికులు 3500/-రూ,లకు మరియు అల్వెన్స్ పెంచాలని కోరగా చర్చలు మరోసారి వాయిదా పడినట్లు రోషపతి తెలిపినారు. జరిగిన చర్చల్లో మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, కుక్కడపు రాంమోహన్ రావు, గెల్లి అప్పారావు వెంకటనారాయణ, డి వెంకటేశ్వర్లు, కోటెశరావు నాలుగు కార్మిక సంఘాలు నాయకులు టి ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి కంకణాల రామయ్య, శ్రీను, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభగల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ద్వారా ప్రోత్సాహం

**-ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ద్రాక్షాయణి**



**చెన్నారావుపేట: 1 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం ,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) టెస్టులో చిలపాక ద్రాక్షాయణి ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.నాలుగేళ్ల పాటు సంవత్సరానికి 12000 చొప్పున 48000 స్కాలర్షిప్ విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలిపారు.ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభా పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని, ఎనిమిదో తరగతి చదువుతున్న ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ద్రాక్షాయణి ఎంపిక కావడం సంతోషకరమన్నారు.పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి ద్రాక్షాయణిని హెచ్ఎం జయతోపాటు, ఉపాధ్యాయులు శశిధర్, బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్.మాధవి, ఎల్.మొగిలి, జి.సుందర్, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహిద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి హుండీ లెక్కింపు



**గుర్రంపోడు: ఫిబ్రవరి 1** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఉమ్మడి గ్రామపంచాయతీ మోసంగి కొత్తలాపురం గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో శని వారం జరిగిన హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగినది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రేపాల శ్రీను మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవం విజయవంతం చేశారని, అలాగే హుండీ ఆదాయం15614 రూపాయలు భక్తులు సమర్పించారని,ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ చేసిన

**జుక్కల్ యూత్ ఫోరం సభ్యులు**



**జుక్కల్: మార్చ్ 01,** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్ లను జుక్కల్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిరధర్ మారుతి,సాయికర్ణ జాదవ్,అయిల్వార్ మారుతి ,బండారి బాలాజీ,సుభామ్,సర్పంచ్ దేవిదాస్ ,ఉపసర్పంచ్ సాయినాథ్,శ్రీనివాస గౌడ్ , సునీల్, రవీందర్ అయిల్వార్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతల మానేపల్లి మండలంలో మహార్ యువజన సంఘం నాయకులు సమావేశం





**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :మార్చి 01** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లిమండలంలో మహార్ యువజ న సంఘ నాయకులు గ్రామస్తులు సమావేశం ఏర్పాటుచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాలను ముందుకు నడపడం కోసం యువకులు అంత ఇక్యమత్యంగా ఉంటూ రాజకీయ పార్టీలకు, అతీతంగా సేవ కార్యక్రమాలు చేస్తూ మహార్ యువకులంతా అంబేద్కర్, బుద్ధుని మార్గంలో నడుస్తూ మహార్ సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తూ :03-మార్చి 2025 న, మహార్ యువజన సంఘం నూతన కమిటీ ఏర్పాటు కోసం, మండలం లోని యువకులు అంత అధిక సంఖ్యలో పాల్గొని, బాబాసాహెబ్ బాటలో ప్రతి ఒక్కరూ నడవల్సిన అవసరం చాలా ఉందని ఈ సమావేశంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహార్ యువజన సంఘం నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# హమాలీలకు గుర్తింపు లైసెన్సులు అందజేసిన చిలుక మధుసూదన్ రెడ్డి



**ఎల్బీనగర్: మార్చ్ 01**గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో పనిచేసే సుమారు 75 మంది హమాలీలకు శనివారం మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి హమాలీలకు గుర్తింపు లైసెన్సులు అందజేశారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా మార్కెట్లో పని చేసే హమాలీలకు గుర్తింపు లైసెన్స్ లేవని, తమ పాలకవర్గం ఏర్పాటు తర్వాత అటు బాటసింగారం పండ్ల మార్కెట్లో, ఇటు ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో నిరంతరం శ్రమించే హమాలీలకు గుర్తింపు లైసెన్సులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. లైసెన్సులతో పాటు వారికి ప్రమాద భీమా, రెండు జతల దుస్తులు కూడా అందజేస్తామని హామీనిచ్చారు. హమాలీలు రైతులతో, వ్యాపారులతో, వినియోగదారులతో క్రమశిక్షణగా మెలగాలని సూచించారు. హమాలీలను కుటుంబసభ్యులుగా భావిస్తామని, వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కరాచారి, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, వహీద్ తో పాటు పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, నవరాజ్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మేకం లక్ష్మి, దోమలపల్లి అంజయ్య, నరసింహ, ఇబ్రహీం, సిఐటియు నాయకులు వీరయ్య, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్. అంజి రెడ్డి రివర్ ఆసుపత్రి ని ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ పట్టణము : మార్చి 01,**

చర్చిరోడ్డు లో నూతన డాక్టర్. అంజి రెడ్డి రివర్ ఆసుపత్రి ని ఏర్పాటు చేశారు. కాగా శనివారం ఆసుపత్రి ప్రారంబోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిదిగా మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై అసుపత్రిలోని ఈఏంటీ , సిజేరియన్ వార్డులను ప్రారంబించారు..ఈ సందర్బంగా మాజీ శాసన సభ్యులు భాస్కర్ రావు మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అలాగే పేద , మధ్యతరగతి ప్రజలకు కూడా ఫీజు అందుబాటులో ఉండేలా వైద్యం అందించాలని కోరారు.. ఈ కార్యక్రమములో డాక్టర్. అంజి రెడ్డి, మేనేజ్మెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి ఒగ్గు జానయ్య, నాగరాజు, ఆర్.ఏం.పి లు, పి ఏం.పి లు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌటాల : మార్చ్ 1, :**మనమే తెలంగాణ బలం. మనమే తెలంగాణ గళం అనే ఆలోచనతో శనివారం కౌటాల మండలములోని పార్డీ గ్రామంలో మండల యూత్ అధ్యక్షులు లితాళ్ళపల్లి కార్తీక్ సమక్షంలో భారత రాష్ట్ర సమతి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పర్ధి గ్రామ మాజీ సర్పంచ్ తొరెం దివాకర్,మాజీ వార్డ్ మెంబర్ ఛాప్లె రాందాస్, సురేష్, మోతిరాం, అనంద్రావు, దిలీప్,పోచ్చు నర్సింలు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజలు కలకలం



**కురవి** :మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చిలుకోడు గ్రామ శివారులో క్షుద్ర పూజలు కలకలం రేపాయి.గుర్తు తెలియని వ్యక్తులు, శుక్రవారం రాత్రి సమయంలో నిమ్మకాయలు, బొగ్గులు తలంబ్రాల బియ్యం , జాకెట్ ముక్క, మిరపకాయలు, రక్తంతో కలిపిన బియ్యం, 9 కులాల దారాలు, కోడిగుడ్డు, కలిపి క్షుద్ర పూజలు చేసినట్టు స్పష్టంగా కనిపించాయి.. ఈ రహదారి నుండి మోడల్ స్కూల్ కు విద్యార్థులు వెళ్తారు.తరుచుగా ఇదే ప్రదేశంలో క్షుద్ర పూజలు జరుగుతున్న అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. విద్యార్థులకు ఏమైనా ప్రమాదం చేయాలని చూస్తున్నారా లేదా చిలుకోడు గ్రామానికి అరిష్టం చేయాలని చూస్తున్నారా అని. గ్రామస్తులు ఆరోపిస్తున్నారు అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కృషి చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన

**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ వరంగల్ ఎంపి కడియం కావ్య**



**వరంగల్** :ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ఎంపీ కావ్య ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి నాయిని రాజేందర్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి కేఆర్ నాగరాజు ,మురళి నాయక్ ,డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు.

## మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో

**విద్యార్థినులకు పెన్నులు మరియు ఎగ్జామ్ ఫ్యాడులను పంపిణి**



**పాలకుర్తి** :జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినులకు పెన్నులు మరియు ఎగ్జామ్ ఫ్యాడులను మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో కస్తూర్బా పాఠశాలలో పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి మరియు ఎంఈఓ పోతుగంటి నరసయ్య లతో కలిసి ఘంటా రవీందర్ 150 మంది విద్యార్థినులకు, పెన్నులను మరియు ఎగ్జామ్ ఫ్యాడ్ లను బహుకరించారు, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు డీ



**:-మరిపెడ** :మహబూబాబాద్, మరిపెడ జాతీయ రహదారిపై కొరివి పెద్ద చెరువు మూల వద్ద ఎదురెదురుగా వస్తున్న బొలెరో వాహనం మరియు షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొని బొలెరో వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డ వాహనదారులు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పాత 69జీవో ప్రకారం పనులు చేపట్టాలని ఆర్డీఓ కు వినతి పత్రం అందజేసిన రైతులు



**/నారాయణపేట్ జిల్లా** : 69 జీవో ద్వారా జరిగే పనులు ఉసిర్ల శివారు లో గల సన్నకారు రైతుల పొలాల కాలువ వెళుతున్నందున రైతులకు తీవ్ర నష్టం వాటిల్లి జీవనోపాదికి ఇబ్బంది కలుగుటుందని పాత 69 జీవో ప్రకారం కాలువపనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఉసిర్ల రైతులు ఆర్డీవో కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో గోవింద్ గేరిలక్ష్మి కాంత్ కాత్రే చింతలప్ప రామస్వామి ఎల్లాప్ప యాదవ్ చిన్నయ్య యాదవ్ కాత్రే నర్సింహులు సిద్దప్ప శంక్రమ్మ వామన్ ప్రవీణ్ కుమార్ రాములు బాలప్ప బస్సప్ప గోపాల్ మల్లప్ప హన్మంతు కిష్టప్ప తమ్మప్ప కనకప్ప శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# భవనం ఇతర నిర్మాణ కార్మిక సంఘం భద్రాద్రి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చెయ్యండి

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్**



**అశ్వాపురం** ::అశ్వాపురం మండలం అశ్వాపురం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండని, అశ్వాపురం మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం మండల బిల్డింగ్ యూనియన్ నాయకులతో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున హాజరై వారు మాట్లాడుతూ...భారతదేశ వ్యాప్తంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన పోరాటాల ఫలితంగానే ఆనాడు కేంద్ర హోం మంత్రి కామ్రేడ్ ఇంద్రజిత్తు గుప్తా, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చతురాన మిశ్రా, ఆధ్వర్యంలో1996 లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రం భవనం మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకోవాలని చూస్తుంది అని, తెలంగాణ వ్యాప్తంగా 2009 నుండి వెల్ఫేర్ బోర్డు ద్వారా 11 రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది, ప్రస్తుతం ప్రమాద మరణంకు 6.30,000, సహజ మరణంకు 1.30,000, వివాహ ప్రస్తుతీకి కానుకగా 30 వేల రూపాయలు సంక్షేమ పథకాల బోర్డు ద్వారా ప్రభుత్వ అందిస్తుంది, ఈ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు కొంతమేరకే రక్షణగా ఉన్నాయని, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, వంటి ఇతర రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న పింఛన్ పిల్లలకు స్కాలర్షిప్ లు, సొంత వసతి గృహములు, వంటి పథకాలు అమలు చేస్తున్నటువంటి పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలి ఉన్న పథకాలకు నిధులు పెంచాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు మేలపుర సురేందర్ రెడ్డి, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సర్వ కృష్ణ, భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల నాయకులు చుంచు వీరాలు, రాయపూడి రాజేష్, ముద్దిశెట్టి నరసింహారావు, రెడ్డిబోయిన వెంకన్న, అక్కినపల్లి నాగేంద్రబాబు, వేపూరి శ్రీను, సంతోష్, బాలకృష్ణ, సబ్కా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్సై కథలప్ప ని సన్మానించిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట్ జిల్లా** :పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన. ..సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచన కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష పోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఎస్సైగా 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి ఫిబ్రవరి-28వ తేదిన పదవీ విరమణ పొందిన కృష్ణ పోలీస్ స్టేషన్ ఏఎస్సై పి.కథలప్ప శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి వారి సేవలను అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పదవీ విరమణ సవ ుయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంట ాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొద లవుతుందని,పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిర ుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటు ంబ సభ్యులతో గడుపుతూ సమాజ సేవ చేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా చూడాలని తెలిపారు. పోలీస్ శాఖ మీకు ఎల్లవేళలా అండగా ఉంటదని ఎస్పీ హామీ ఇచ్చారు.ప్రతి ఒక్క రికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యో గం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు.
ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ త్వరగా వచ్చేలా చూడాలని వారికి రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో కథలప భార్య చంద్రకళ, కొడుకులు ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ కుమార్, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## చరిత్ర పునాదుల మీదే జాతి నిర్మితమవుతుంది

## :- మంత్రి సీతక్క

**సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు అరణ్య పుత్రిక**



**ములుగు బ్యూరో** :తల్లి తన పిల్లలను అపాయం రాకుండా తన రెక్కల చాటున ఏవిధంగా రక్షించుకుంటుందో.. అదే రీతిలో తనకు పుట్టిన రెండు మాసాల కుమారున్ని వదిలి, ప్రజల రక్షణ ముఖ్యం అంటూ నక్సలైట్ ఉద్యమంలో ప్రాణ త్యాగానికి సిద్ధపడి మహనీయుల ఆశయాలను ఆచరిస్తూ ములుగు ప్రజలను తన రెక్కల చాటున కాపాడుకున్న చరిత్ర సీతక్క గారిది. నేడు ములుగును దినదినాభివృద్ధి లో ముందుకు తీసుకు వెళుతున్న మంత్రి సీతక్క గారు సద్గురు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ములుగు జిల్లా కేంద్రములో సంత్ సేవా లాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సేవాలాల్ గారు ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకంతో వంటి ఆశయాలని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పని చేసి, రేపటి తరానికి సేవాలాల్ సేవలను అందించాలాన్నారు. చరిత్ర లేనిది వర్తమానం లేదు.. నేడు లేనిది రేపు లేదు చరిత్ర పునాదుల మీదే మన జాతి నిర్మితమవుతుంది, సేవాలాల్ ఇచ్చిన శాంతి బోధనలు, సమానత్వం, అహింస స్ఫూర్తితో ముందుకు నడవాలాన్నారు. బంజారాల స్థిర నివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని అన్నారు. మనం మూలాలు మరవద్దు ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు వేష భాషలను , మర్చిపోవద్దు, మూలాలు పోతే అస్తిత్వం దెబ్బతింటుంది, అప్పుడు హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉండదు, మన జాతి గురించి మనం సగర్వంగా చెప్పుకోవాలి, ఆస్తులు హోదాలు కాదు.. ఫ్రెండ్లీగా, శాంతి, సోదర భవంతో బతుకుతున్నాం అన్నదే ముఖ్యం అన్నారు. గతంలో సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టాయని.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 17వేల కోట్ల ను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిందని అన్నారు.

## షాద్ నగర్ లో ప్రైవేట్ పాఠశాలల కార్పొరేట్ స్కూల్స్ నయా దందా



**షాద్ నగర్ మార్చ్01:** వచ్చే అకాడమిక్ ఇయర్ సంబదించిన అడ్మిషన్స్ ఇప్పుడే ఓపెన్ చేసి ఫీజులు వసూలు చేస్తున్న షాద్ నగర్ లోని కొన్ని స్కూల్సఅకడమిక్ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులకు టార్గెట్స్ కేటాయించి ఇంటి- ఇంటి అడ్మిషన్ క్యాంపినయ్ నిర్వహహిస్తున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి అకాడమిక్ ప్రారంభం కాకముందే స్పెషల్ ఆఫర్ పేరుతో బ్యానర్లు, కరపత్రాలు తో హడావిడి చేస్తున్నటువంటి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ టీచర్స్ ని సేల్స్ ఎంప్లాయిస్ గా మార్చిన స్కూల్స్ లో ఎక్కువ అడ్మిషన్స్ ఎవరు తీసుకువస్తే వారే స్కూల్ హెడ్ మాస్టర్ గా నియమిస్తాము అని హామీలు అడ్మిషన్స్ కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్న కొన్ని స్కూల్స్.సినిమా టికెట్స్ మాదిరిగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలలు ముందస్తుగా అడ్మిషన్స్ తీసుకుంటున్నటువంటి స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలి వారు అన్నారు.అలాగే కమిషన్ బ్రోకర్లతో అడ్మిషన్ వర్క్ నిర్వహిస్తున్నటువంటి స్కూల్స్ పై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలి.

## పద్మశాలి 8వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి.జిల్లా అధ్యక్షులు కెంచె ఉదయభాను



**నారాయణపేట్ జిల్లా** :హైదరా బాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఈ నెల 9న జరిగే పద్మశాలి 8వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు కెంచె ఉదయభాను అన్నారు. శనివారం నారాయణపేట పట్టణంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చేనేత కార్మికులు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహా కార్యదర్శి ఆడెం సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్ను ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు క్యాతన్ రఘువీర్, నాయకులు సంబర్ శీను, యంగలి విఠోబ, క్యాతన్ తిలక్, గోరంట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా** :ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన గావించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం
జిల్లా కలెక్టర్ నారాయణపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సింగార్బేస్,భవిత కేంద్రంను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన ఏవిధంగా జరగుతుందో తనిఖీ చేయడం జరిగింది.
భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాలు (పీజీయోతిరపి, హోమం బేసిక్ ఏడ్యకేషన్ గురించి సంబంధిత ఐఈఅర్ పి, ఎంఈఓ లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఈ కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్, యాదయ్యా శెట్టి,శ్రీనివాస్ సెక్టోరియల్ ఆఫీసర్, ఎంఈఓ బాలాజీ, శ్రీనివాస్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువు వదురులను ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల అభినవరెడ్డి



**:-డోర్నకల్** :మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లోని చిలుకోడు గ్రామ నివాసి అయిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ వార్డ్ మెంబర్ అవనగంటి రామస్వామి మనవరాలు రేండ్ల దేవి స్రవంతి నాగరాజు ల వివాహ మహోత్సవానికి గొల్ల చర్ల గ్రామంలోని విజయ గార్డెన్ కు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వది ంచిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల అభినవరెడ్డి, డోర్నకల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్, మరిపెడ మాజీ సర్పంచ్ బానోత్ రాంలాల్ నాయక్, , కాలా మహేం దర్ జైన్, అంబరీష, అశోక్, అనంతుల ఉపేందర్ గౌడ్, సారంగపాణి, తారాచంద్, బుట్టి విజయ్, బత్తుల రాజు, అశ్వక్, జరపల రాము, నందా నాయక్ భూక్య శ్రీను లు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## దాహార్తిని తీర్చే మంచినీళ్లు అమూల్యం

**ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల హర్షం**
**రామచంద్రాపూర్ గేటు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**




**షాద్ నగర్ మార్చ్01:** వేసవికాలంలో సామాన్య ప్రజల దాహార్తిని తీర్చే మంచినీళ్లు అమూల్యమని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం కొందుర్గు మండలం రామచంద్రాపురం గేటు వద్ద కీర్తిశేషులు మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు రవీందర్ రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. సామాజిక సేవే లక్ష్యంగా సామాన్య ప్రజలకు ఉచితంగా మంచినీళ్లను అందించాలనే సదుద్దేశంతో రవీందర్ రెడ్డి త్రాగనీరు వసతిని కల్పించడం వర్షదాయకమని, ఆయన పనితీరు ఆదర్శనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలు సామాజిక సేవ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని, తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు పీఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కొందుర్గు, చౌదరిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, హఫీజ్, చలివేంద్రం ఏర్పాటుదాత రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు రామకృష్ణ, బందులాల్, రాజారామేశ్వర్ రెడ్డి, రామచందర్, భాగ్యరీ నర్సిములు, గోపాల్ నాయక్, నర్సింహా రెడ్డి, ఆంజనేయులు, శేఖర్, బుచ్చయ్య, ప్రేమ్, శేఖర్, భీంసేనడిప్యూటీ సర్పంచ్ కుమార్,మాజీ ఎంపిటిసిలు సత్య ప్రమోద్, దంగాల రాములు. బీఆర్ఎస్ నాయకులు రాంచంద్రయ్య,భాగాల రాములు,చిట్యాల రవి, గణేష్, బి. విజేందర్రెడ్డి, రమేష్, రాకేష్, రామకృష్ణ, మంగలి చెన్నయ్య, మంగలి భీమ్, మంగలి రమేష్, మంగలి రాఘవేందర్, జి. శేఖర్,భాగాల సతీష్, భాగాల కుమార్, పామిడి రమేష్, పామిడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పుట్టడమే శాపమా ఆ తల్లి చేసిన పాపం ఏంటి ఆపసిబిడ్డకు దిక్కు ఎవరు



**ఆడపిల్ల పుట్టిందని ఉడయించిన భర్త ఆడపిల్లలపై వివక్ష ఇంకెన్నాళ్లు.**
**ఈ వివక్షపై అధికారుల లోపమా అవగాహన కల్పించడం మరిచారా**
**మహబూబాబాద్ ధర్మన్న కాలనీ**

**మహబూబాబాద్ :** ప్రస్తుత సమాజంలో ఆడా,మగా ఇద్దరు సమానంగా రాణిస్తున్నారు.కొన్ని రంగాల్లో మగవారి కంటే ఆడవారే ముందున్నారు.సమాజం ఎంతగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ కొందరిలో మార్పు రావడం లేదు.ఆడపిల్ల పుట్టడమే పాపంగా భావిస్తున్నారు.ఆడపిల్ల..ఆడపిల్ల పుట్టిందని భార్యకు వేధింపులు శర మామూలుగా తయారైనది.ప్రస్తుత సమాజంలో ఆడా,మగా ఇద్దరు సమానంగా రాణిస్తున్నారు. కొన్ని రంగాల్లో మగవారి కంటే ఆడవారే ముందున్నారు.ఆడపిల్ల పుట్టిందనే కారణంతో కట్టుకున్న వారి పట్ల క్రూరంగా ప్రవర్తిస్తున్నారు.తీవ్ర వేధింపులకు గురి చేసి,ముప్పుతిప్పలు పెడుతున్నారు.కొన్ని సార్లు హత్యలు చేసేందుకూ వెనుకాడటం లేదు.తాజాగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ కాలనీలో ఇలాంటి ఘటనే జరిగింది.ఆడపిల్లను జన్మించిందన్న కారణంతో ఓ ప్రబుద్ధుడు భార్య పట్ల అమానుషంగా ప్రవర్తించారు. మొదట ప్రేమ అంటూ వెంటబడి మాయ మాటలు చెప్పి గర్భవతిని చేశాడు.ఆ తర్వాత పెళ్లికి నిరాకరించాడు. పోలీస్ వారు తమదైన రీతిలో కౌన్సిలింగ్ చేయగా పెళ్లికి అంగీకరించాడు.స్థానిక జిల్లా కేంద్రంలోని ఓ గుడిలో వివాహం చేసుకున్నాడు.ఇప్పుడు సీన్ మళ్లీ మొదటికి వచ్చింది.ఆడపిల్ల పుట్టిందని విడాకులు కావాలంటూ వేధించాడు.ఈ తతంగం మొత్తం జరిగి ఆరు నెలలు గడుస్తున్న పట్టించుకునే నాధుడే కరువాయే. చివరికి అత్తమామల ఇంటికి వెళ్లి కూర్చున్న కూడా ఫలితం లేకపాయే. చంటి బిడ్డను మండుటి ఎండలో ఎత్తుకొని పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతూ.నాకు న్యాయం చేయండి.నా భర్తకు నా దగ్గర పంపించండి.అంటూ ఆ అభాగ్యురాలు వేడుకుంటుంది.

## వెంకమ్మగూడలో ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్**
**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**షాద్ నగర్ మార్చ్01:** మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలోని శివాలయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు పొందారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం గ్రామాల్లోని దేవాలయాల్లో దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు పొందారు. ఈ కార్యక్రమంలోజడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఎసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, అశోక్, శ్రవణ్ పట్వారీ, రాజు, కుమార్, జె.కె నర్సింలు, నాయకులు మెండే కృష్ణ యాదవ్, జంగిలి కుమార్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.?

## నెలరోజులపాటు కాచిగూడ-నిజామాబాద్ డెమో రైళ్లు రద్దు

**హైదరాబాద్,మార్చి1:** కాచిగూడ-నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ-నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. లింగంపల్లి-విజయవాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

# విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

**ఐటీడీఏ పీవో బి. రాహుల్**






**భద్రాచలం :** పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులలో చదువులో వెనకబడ్డ పిల్లలకు రాత్రి ఉదయం స్టడీ అవర్స్ ప్రతిరోజు తప్పని సరిగా జరిగేలా చూసి హెచ్ఎం వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు పిల్లలతో పాటు రాత్రి బస చేయాలని వాటికి సంబంధించిన ఫోటోలు రాత్రి 11 గంటల లోపు తనకు పంపించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత హెచ్ఎం వార్డెన్ లకు ఆదేశించారు. శనివారం నాడు బీఈడీ కళాశాలలో హెచ్ఎం వార్డెన్ లతో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు చేపట్టవలసిన కార్యాచరణ పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు గడువు దగ్గర పడుతున్నందున స్పెషలాఫీసర్లు, ఏటీడీవోలు, హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక బాధ్యతను తీసుకొని పిల్లలందరూ పరీక్షలు బాగా రాసేలా వారికి అవగాహన కల్పించాలని, ప్రీ ఫైనల్ పరీక్షలు కాగానే పేపర్ కరెక్షన్ చేసేటప్పుడు పిల్లలు రాసిన విధానాన్ని గమనించి వారికి తప్పులు లేకుండా పరీక్షలు రాసేలా చూడాలని, సబ్జెక్ట్ టీచర్లు పిల్లలకు సబ్జెక్టుల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని, పదవ తరగతి పిల్లలకు ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, డార్మెటరీ శుభ్రంగా ఉంచుకోవాలని, ఎండాకాలం సమీపిస్తున్నందున పిల్లలకు ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెచ్ఎం వార్డెన్ లతో పాటు టీచర్లు ఎవరు సెలవులు పెట్టకూడదని, అత్యవసరముగా సెలవు పెట్టదలుచుకుంటే ఏటీడీవో, డిడి దృష్టికి తీసుకొని పోయి పర్మిషన్ తీసుకోవాలని, ఏటీడీవోలు తమ పరిధి లోని పాఠశాలలను రాత్రిపూట మాత్రమే విజిట్ చేయాలని, స్టడీ అవర్స్ లో పిల్లలు హోంవర్క్ చేస్తున్నది లేనిది చూడాలని, పరీక్షలు అంటే పిల్లలు భయపడకుండా వారి కదలికలను గమనించి వారికి ధైర్యం చెప్పి పిల్లలందరూ పరీక్షలు బాగా రాసేలా చూసి ప్రతి ఇన్స్టిట్యూషన్లో అత్యుత్తమ గ్రేడ్ లో పిల్లలందరూ పాసయ్యేలా చూడాలన్నారు. త్వరలో పాఠశాలల వారీగా కెరియర్ గైడెన్స్ ప్రేరణ కార్యక్రమాలు ఆ మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రారంభిస్తామని సంబంధిత ఏటీడీవోలు హెచ్ఎంలు పదవ తరగతి చదివిన తర్వాత ఏ రంగంలో స్థిరపడతారో పిల్లల్లో దాగి ఉన్న గోల్ గురించి తెలుసుకొని అధికారులు ఇచ్చే సలహాలు సూచనలను పిల్లల అర్థం చేసుకునేలా వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. ప్రతి పాఠశాలలో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే చేయిస్తామని, నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ వల్ల వంట పాత్రలకు ఇబ్బంది అవుతుందని తన దృష్టికి వచ్చినందున వంట పాత్రలు అలాగే ప్రతి పాఠశాలలో బెంచీలు సరఫరా చేస్తామని, ఆర్ఓ ప్లాంట్ మరియు సెప్టిక్ ట్యాంక్, బాలికల పాఠశాలలకు కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తామని,లేబరేటరీలు డెవలప్ చేయడానికి అన్ని రకాల సామానులు ఈ ఎండాకాలం సెలవులు కాగానే సమకూరుస్తామని, పిల్లలకు మాత్రం నాణ్యమైన విద్యను అందించడానికి అందరూ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటీడీవోలు అశోక్ కుమార్, జహీరుద్దీన్, చంద్రమోహన్, రాధమ్మ ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్చార్జి డిఎస్పి ఎన్ బుచ్చయ్య



**నారాయణపేట జిల్లా :** ఖ-విద్యార్థులు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. డీఎస్పీ నల్లపు లింగయ్య
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని డిఎస్పీలు నల్లపు లింగయ్య, ఎన్ బుచ్చయ్య లు పిలుపునిచ్చారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో తెలంగాణ యాంటీ నార్కో ట్రిక్స్ బ్యూరో %ఇన్‌ఛా% ఎన్ బుచ్చయ్య, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాంటీ నర్కో ట్రిక్స్ బ్యూరో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ డిఎస్పి ఎన్ బుచ్చయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నిరోధానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తుందని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి వాటిని నివారించాలని, డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. మన పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని తెలిస్తే సామాజిక బాధ్యతగా పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే ఎలాంటి ప్రభావాలు చూపుతాయి వాటి వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతాయని పిపిటి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ 712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సునిత, ఎక్సైజ్ ఎస్సైలు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**
**ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు**



**తేదీ, ఫిబ్రవరి 28, శుక్రవారం రాత్రి నిర్మల్ :** పట్టణంలోని నటరాజ్ నగర్ ప్రభుత్వ వెనకబడిన కులాల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్నిపూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన కులాల అధికారి వి. రాజేశ్వర్ గౌడ్, ఎస్ డబ్ల్యూఓ డి. లత, ఎస్ డబ్ల్యుఓ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి ఎమ్మెల్యే డా"మురళీ నాయక్



**:-మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లాలో ఎన్నో సంవ త్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని మరియు కాంగ్రెస్ నాయకులను, కార్యక ర్తలను కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కూడా తాను ప్రతి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యతలకు భరోసా ఇస్తూ ముందుండి నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి కీ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్

## నిరుపేద సంగెం వెంకన్న కుటుంబానికి అండగా ఎస్సై సతీష్



**:-కురవి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సంగెం వెంకన్న ఇటీవల మరణించగా వారి దశదినకర్మలను దగ్గరుండి అందరికీ భోజనం వడ్డించిన కురవి ఎస్ఐ గంద్రతి సతీష్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం,2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా తన వంతుగా సాయం చేస్తానని ఎస్సై సతీష్ హామీ ఇచ్చారు.గ్రామవాసి మెంతుల లక్ష్మీ తిరుమల్ 25 కేజీల బియ్యానికి 1500 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.అదేవిధంగా ఆ కుటుంబానికి గ్రామస్తులు ఎవరి తోచిన విధంగా తమ వంతు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది.సంగెం వెంకన్న కుటుంబం గ్రామస్తులకు, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# రోజులో రూ.9 లక్షల కోట్లు..
## 5 నెలల్లో రూ.94 లక్షల కోట్లు

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ట్రంప్ పుణ్యమా అని ప్రపంచ ఆర్థిక వ్యవస్థల మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. అమెరికా ఫస్ట్ పేరుతో తమకు తమ దేశం తప్పించి.. ప్రపంచ దేశాలతో సంబంధం లేదన్న విషయాన్ని ట్రంప్ అదే పనిగా స్పష్టం చేయటమే కాదు.. ఆ దిశగా రోజువారీగా తీసుకుంటున్న సంచలన నిర్ణయాలు ప్రపంచం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. తాజాగా కెనడా.. మెక్సికో ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ లను మార్చి నాలుగు నుంచి అమలు చేయనున్నట్లుగా ట్రంప్ స్పష్టం చేస్తున్నారు.అదే సమయంలో చైనా మీద విధించిన పది శాతం పన్నుకు అదనంగా మరో పది శాతం టారిఫ్ విధిస్తున్నట్లుగా ట్రంప్ స్పష్టం చేయటం ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. ఈ మొత్తం ప్రభావం మన స్టాక్ మార్కెట్ మీద పడంది. మన సూచీలు దారుణంగా క్షీణించాయి. ట్రంప్ అధికారంలో చేపట్టటానికి కాస్త ముందుగా మొదలైన పతనం.. అంతకంతకూ తీవ్రరూపం దాలుస్తోంది. నిఫ్టీ వరుసగా ఎనిమిదో రోజు డీలా పడింది.విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు మరింత పెరగటం.. ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు మార్కెట్ సెంటిమెంట్ ను దెబ్బ తీశాయి. దేశీయంగా చూస్తే.. అక్టోబరు – డిసెంబరు త్రైమాసికానికి జీడీపీ వృద్ధి గణాంకాల విడుదల నేపథ్యంలో



మదుపర్లు అప్రమత్తతో వ్యవహరించారు. దీంతో.. మార్కెట్ కు మరోసారి పతనాన్ని చూసింది. బ్లాక్ ఫ్రైడేగా మారిన ఈ శుక్రవారం ఒక్కరోజులో రూ.9 లక్షల కోట్ల మదుపర్లు సంపద ఆవిరైంది.నిజానికి భారత స్టాక్ మార్కెట్ మాత్రమే కాదు ఆసియా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగియగా.. ఐరోపా మార్కెట్లు ప్రతికూల ధోరణితో మొదలు కావటం గమనార్హం. బీఎస్ ఈలో నమోదిక కంపెనీల మార్కెట్ విలువ ఒక్క శుక్రవారం రూ.9,08,798.67 కోట్లు తగ్గింది. ఈ వారం మొత్తమ్మీదా రూ.20 లక్షల కోట్ల మేర మదుపర్లు సంపదనకు నష్టం వాటిల్లగా.. గడిచిన ఐదు నెలల్లో సాగుతున్న పతనం విలువ దాదాపు రూ.93.91 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఈ ఏడాదిలో సెన్సెక్స్.. నిఫ్టీకి ఒక రోజులో వచ్చిన అత్యధిక నష్టాలు ఇవే.2024 సెప్టెంబరు 27న సెన్సెక్స్ 85,978 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టాన్ని తాకింది. అక్కడ నుంచి చూస్తే.. ఇప్పటికి 14.8 శాతం సూచీ నష్టపోయి 12,780 పాయింట్లకు పరిమితమైంది. నిఫ్టీ సైతం తన జీవిత కాల గరిష్ఠమైన 26,277 పాయింట్ల నుంచి 15.7 శాతం తగ్గింది.ఈ ఐదు నెలల్లో 4,152 పాయింట్లను కోల్పోయింది.నిఫ్టీ 500 సుచీల్లో 148 కంపెనీల షేర్లు తాజా 52 వారాల కనిష్ఠానికి దిగి వచ్చాయి. 20 కంపెనీల షేర్లు 10–20 శాతం శ్రేణిలో నష్టపోయాయి. 318కంపెనీల షేర్లు లోయర్ సర్క్యూట్ ను తాకాయి. మార్కెట్ ఇదే తీరు కొనసాగితే వచ్చే ఆర్థిక సంవత్సరానికి సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ పన్ను రూపంలో రూ.80వేల కోట్లు వస్తాయని అంచనా వేశారని.. తాజా పరిణామాల్లో రూ.40వేల కోట్ల అంచనాల్ని అందుకోవటం కష్టమేనంటున్నారు. అంతేకాదు.. ప్రస్తుతం స్టాక్ మార్కెట్ లో 1–2 కోట్ల మంది మాత్రమే కార్యకలాపాలు కొనసాగిస్తుండటం చూసతే.. ఎంత ఒత్తిడితో మార్కెట్ ఉందన్నది అర్థమవుతుందని మార్కెట్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# సంచలనాల స్కైప్ షట్ డౌన్..
## కీలక నిర్ణయాన్ని తీసుకున్న మైక్రోసాఫ్ట్?



టెక్నాలజీతో ఒక సమస్య ఉంది. ఒక కొత్త సాంకేతికతను క్రియేట్ చేయటం ఎంత కష్టమో..దాన్ని కంటిన్యూ చేయటం.. పోటీని తట్టుకొని నిలవటం అంత తేలికైన విషయం కాదు. అదిరే ఆరంభం ఉండే కొన్ని టెక్నాలజీలు తర్వాతి కాలంలో తగిన పోటీ ఇవ్వలేక కనుమరుగవుతుంటాయి. తాజాగా ఆ కోవలోకే టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కు చెందిన స్కైప్ కూడా చేరుతుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.2000 దశకంలో సంచలనంగా మారటమే కాదు.. అనతికాలంలో ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదరణకు నోచుకున్న ఈ వీడియో కాలింగ్ ప్రోగ్రాం తర్వాతి రోజుల్లో తన కళను కోల్పోవటం తెలిసిందే. తాజాగా వస్తున్న పలు అంతర్జాతీయ కథనాల ప్రకారం స్కైప్ కు మైక్రోసాఫ్ట్ స్వస్తి పలకనున్నట్లుగా పేర్కొంటున్నాయి. అయితే.. సదరు సంస్థ మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.స్కైప్ ప్రివ్యూలో ఒక హిడెన్ మెసేజ్ కనిపించింది. దాని సారాంశం ఏమంటే..ఈ 'మే' నుంచి స్కైప్ అందుబాటులో ఉండదు.. మీ కాల్స్.. చాట్స్ చేస్నుకోవటానికి వీలుగా మైక్రోసాఫ్ట్ టీమ్స్ ఉందని పేర్కొంటూ.. ఇప్పటికే మీ మిత్రులు టిమ్స్ లోకి మారారు అని ఉన్నట్లు పేర్కొన్నారు. 2003లో ప్రారంభమైన స్కైప్.. స్వల్ప వ్యవధిలోనే ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అప్పటివరకు విపరీతమైన ఖర్చుతో కూడుకున్న అంతర్జాతీయ కాల్స్ కు స్కైప్ బ్రేకులు వేసింది.ఈ కారణంగానే 2011లో ఈ సంస్థను మైక్రోసాఫ్ట్ 8.5 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. అయితే.. దీనికి పోటీగా ఐమెసేజ్.. వాట్సాప్.. జూమ్ లాంటి యాప్స్ పుట్టుకురావటంతో ఇది తన పాపులార్టీని కోల్పోయింది. తర్వాతి దశల్లో వచ్చిన జూమ్.. గూగుల్ మీట్స్ స్థాయిలో స్కైప్ తనను తాను అప్ గ్రేడ్ చేసుకోకపోవటం.. ఇది తన అధిక్యతను కోల్పోయింది. ఈ నేపథ్యంలో స్కైప్ ను షట్ డౌన్ చేసి.. ఇప్పటికే తాము డెవలప్ చేసిన మీట్స్ ను మైక్రోసాఫ్ట్ ప్రమోట్ చేస్తున్నట్లు చెబుతున్నారు.తాను డెవలప్ చేసిన మీట్స్ లో స్కైప్ కు మించిన మరిన్ని ఫీచర్లను మైక్రోసాఫ్ట్ జోడించింది. ఇటీవల కోపైలెట్ ఏఐ ఫీచర్లను కూడా జత చేసింది. అయితే.. స్కైప్ ను పూర్తిస్థాయిలో మైక్రోసాఫ్ట్ షట్ డౌన్ చేస్తుందా? లేదంటే మరో రూపంలో తీసుకువస్తుందా? అన్నది మాత్రం తేలట్లేదు.

# చేతులెత్తేసిన ఇంగ్లండ్ బ్యాటర్లు..
## దక్షిణాఫ్రికా టార్గెట్ 180..

చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి గౌరవప్రదంగా ఛాంపియన్స్ ట్రోఫీకి వీడ్కోలు పలుకుదామనుకున్న ఇంగ్లండ్‌కు దక్షిణాఫ్రికా బౌలర్లు షాకిచ్చారు. స్వల్ప స్కోరుకే ఇంగ్లండ్‌ను పెవిలియన్‌కు చేర్చారు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటైంది.చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి గౌరవప్రదంగా ఛాంపియన్స్ ట్రోఫీకి వీడ్కోలు పలుకుదామనుకున్న ఇంగ్లండ్‌కు దక్షిణాఫ్రికా బౌలర్లు షాకిచ్చారు. స్వల్ప స్కోరుకే ఇంగ్లండ్‌ను పెవిలియన్‌కు చేర్చారు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటైంది. గ్రూప్–బికి సంబంధించి జరుగుతున్న చివరి మ్యాచ్‌లో (%[illegible] జం జుఅస్త్ర%) టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు బెంబేలెత్తించారు. ఇప్పటికే ఆస్ట్రేలియా, అఫ్గాన్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది.



ఈ మ్యాచ్‌లోనైనా విజయం సాధించాలని బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఆశలు ఫలించేలా కనిపించడం లేదు. దక్షిణాఫ్రికా బౌలర్ మార్కో జాన్సన్ విజృంభించడంతో ఇంగ్లండ్ టాపార్డర్ తడబడింది. ఫిల్ సాల్ట్ (8), జేమీ స్మిత్ (0), ఓపెనర్ బెన డకెట్ (24)లను జాన్సన్ పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత జో రూట్ (37), హ్యారీ బ్రూక్ (19)తో కలిసి కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. ఆ తర్వాత రూట్, బ్రూక్ స్వల్ప వ్యవధిలోనే అవుటయ్యారు. జాస్ బట్లర్ (21), జోఫ్రా ఆర్చర్ (25) చెప్పుకోదగ్గ పరుగులు చేశారు. మిగిలిన వారు పెద్దగా రాణించలేదు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సన్, ముల్డర్ మూడేసి వికెట్లు తీశారు. కేశవ్ మహారాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి, రబాడా ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఇంగ్లండ్ జట్టుకు కెప్టెన్‌గా జోస్ బట్లర్‌కు ఇదే చివరి మ్యాచ్. ఈ మ్యాచ్ తర్వాత కెప్టెన్సీని వదిలేస్తానని రూట్ ఇప్పటికే ప్రకటించాడు. వరుస రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడి ఇంగ్లండ్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీలో మూడు సెమీస్ బెర్త్‌లు ఇప్పటికే కన్ఫామ్ అయిపోయాయి. గ్రూప్–ఎ నుంచి భారత్, న్యూజిలాండ్ సెమీస్ చేరుకున్నాయి. గ్రూప్–బి నుంచి ఆస్ట్రేలియా సెమీస్ బెర్త్ కన్ఫామ్ చేసుకుంది. నెట్ రన్‌రేట్ ఉంది.

# కష్టాల్లో ఇంగ్లండ్.. 80 పరుగులకే మూడు
## వికెట్లు కోల్పోయిన ఇంగ్లీష్ టీమ్..



టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌ను ఆదిలోనే దక్షిణాఫ్రికా బౌలర్లు దెబ్బకొట్టారు. ఓపెనర్లు స్వల్ప పరుగులకే అవుట్ కావడంతో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, అఫ్గాన్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది.ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు కష్టాల్లో పడింది. గ్రూప్–బికి సంబంధించి జరుగుతున్న చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌ను ఆదిలోనే దక్షిణాఫ్రికా బౌలర్లు దెబ్బకొట్టారు. ఓపెనర్లు స్వల్ప పరుగులకే అవుట్ కావడంతో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. ఇప్పటికే ఆస్ట్రేలియా, అఫ్గాన్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లోనైనా విజయం సాధించాలని బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలించింది ఇంగ్లండ్ ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (8)ను మార్కో జాన్సన్ ఆరంభంలోనే అవుట్ చేసి షాకిచ్చాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన జేమీ స్మిత్ కేవలం మూడు బంతులు మాత్రమే ఆడి పరుగులేమీ చేయకుండా మార్కో జాన్సన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. కాస్త కుదురుకున్నట్టు కనిపించిన ఓపెనర్ బెనె డకెట్ (24)ను కూడా జాన్సన్ పెవిలియన్‌కు పంపించాడు. మొత్తం మూడు వికెట్లు జాన్సన్ ఖాతాలోనే పడ్డాయి. ప్రస్తుతం జో రూట్ (28 బ్యాటింగ్), హ్యారీ బ్రూక్ (16 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం ఇంగ్లండ్ 14 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేసింది.ఇంగ్లండ్ జట్టుకు ఇదే చివరి మ్యాచ్.

# అప్పటివరకు ఆడుతూనే ఉంటాడు.. కోహ్లీ రిటైర్మెంట్‌పై తేల్చేసిన రాహుల్



చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు అదరగొడుతోంది. వరుసగా బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ను చిత్తు చేసిన టీమిండియా.. దర్జాగా సెమీఫైనల్‌లోకి అడుగుపెట్టింది. రేపు న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో ప్రయోగాలకు సిద్ధమవుతోంది మెన్ ఇన్ బ్లూ. అన్ని విభాగాల్లోనూ జట్టు బలంగా ఉంది. ఏవైనా నెగెటివ్‌లు ఉన్నా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చూసుకుంటాడనే భరోసా అందరిలో ఉంది. దీనికి కారణం పాక్‌పై అతడు సెంచరీతో జోరు మీదుండటమే. ఫామ్‌లేమితో కొన్నాళ్లుగా ఇబ్బందులు పడిన కింగ్.. ఇప్పుడు తిరిగి లయను అందుకున్నాడు. ఈ నేపథ్యంలో స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్‌కు విరాట్ అందించిన సేవలను అతడు కొనియాడాడు.అప్పటివరకు నో బ్రేక్'భారత క్రికెట్‌కు కోహ్లీ అపూర్వ సేవలు అందించాడు. టీమిండియా తరఫున అతడు ఆడిన తీరును వర్ణించడానికి మాటలు సరిపోవు. గత మ్యాచ్‌లో అతడు సెంచరీ కొట్టడం చాలా సంతోషంగా అనిపించింది. అతడికి ఉన్న సామర్థ్యానికి బిగ్ మ్యాచెస్‌లో ఇలాంటి బిగ్ నాక్స్ అలవోకగా ఆడతాడు. ఫామ్ గురించి దిగులు చెందడం వృథా. టైమ్ వస్తే అతడ్ని ఎవరూ ఆపలేరు' అని రాహుల్ చెప్పుకొచ్చాడు. విరాట్‌లో ఇంకా ఎంతో ఆట మిగిలే ఉందని.. అతడు మరిన్ని సెంచరీలు కొట్టాలని ఆశిస్తున్నానని పేర్కొన్నాడు కేఎల్.తగ్గని పరుగుల దాహంకోహ్లీ రిటైర్మెంట్ రూమర్లపై టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ కూడా స్పందించాడు. అతడు ఇప్పట్లో రిటైర్ అవ్వడని ఇన్‌డైరెక్ట్‌గా క్లారిటీ ఇచ్చాడు. 'కోహ్లీ పరుగుల దాహంతో ఉన్నాడు. క్రికెట్ అంటే అతడికి ఇంకా ఇష్టం పోలేదు. గేమ్‌ను అతడు ఇంకా ఎంజాయ్ చేస్తున్నాడు. ఆట మీద అతడికి ఉన్న ప్యాషన్ తగ్గలేదు. అతడు అలవోకగా మరో 3 నుంచి 4 ఏళ్ల పాటు టీమిండియాకు ఆడతాడు' అని బంగర్ చెప్పుకొచ్చాడు. కోహ్లీ సుదీర్ఘ కాలం ఆడటం ఖాయమని అటు రాహుల్ అనడం.. విరాట్ మరో మూడ్నాలుగు ఏళ్ల పాటు ఆడటం పక్కా అని మాజీ కోచ్ అనడంతో ఇప్పట్లో రిటైర్మెంట్ లేనట్లేనని నెటిజన్స్ చెబుతున్నారు. కోహ్లీ ఇలా ఆడితే ఎన్నాళ్లైనా అతడి ఆటను చూస్తూ ఆస్వాదిస్తామని, సపోర్ట్ చేస్తామని చెబుతున్నారు.

కాగా, చాంపియన్స్ ట్రోఫీకి ముందు బంగర్ ట్రైనింగ్‌లో బ్యాటింగ్ సాధన చేశాడు కోహ్లీ. ఫామ్‌ను అందుకునేందుకు నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చాడు

# ఇంత చీప్ మెంటాలిటీనా..
## పాక్‌పై టీమిండియా స్టార్ తండ్రి సీరియస్

టీమిండియా లెజెండరీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ తరచూ వివాదాల్లో నిలుస్తుంటాడు. ఏ విషయం మీదైనా తాను అనుకున్నది చెప్పడం, భయపడకుండా కామెంట్ చేయడం, నిలదీయడం ఆయన స్టైల్. తాజాగా అలాంటి వ్యాఖ్యలే చేసి మళ్లీ దుమారం రేపాడు యోగ్‌రాజ్. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లో జరిగిన ఓ ఘటనపై యువీ తండ్రి సీరియస్ అయ్యాడు. ఇంత చీప్ మెంటాలిటీ ఏంటంటూ పాక్ ప్లేయర్‌పై ఫైర్ అయ్యాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విషయంలో షాహీన్ అఫ్రిదీ వ్యవహరించిన తీరు సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు యోగ్‌రాజ్.దమ్ముంటే ఔట్ చేయాలెపాకిస్థాన్‌తో మ్యాచ్‌తో విరాట్ కోహ్లీ ఫామ్‌ను అందుకున్నాడు. గత కొన్నాళ్లుగా పరుగులు చేయడంలో సతమతమవుతున్న కింగ్.. కీలకమైన దాయాదితో పోరుతో టచ్‌లోకి వచ్చాడు. ఆ మ్యాచ్‌లో 111 బంతుల్లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పాక్ సంధించిన 241 పరుగుల టార్గెట్‌ను అందుకోవడంలో కోహ్లీ కీలకపాత్ర పోషించాడు. అయితే ఓ సమయంలో విరాట్ సెంచరీ మార్క్‌ను అందుకోవడం కష్టమని అంతా అనుకున్నారు. గెలుపు కోసం చేయాల్సిన పరుగులు తక్కువగా ఉండటం, పాక్ బౌలర్లు పదే పదే వైడ్లు వేయడంతో విరాట్ మూడంకెల మార్క్ అందుకోకపోవచ్చని అనుకున్నారు. కానీ ఎట్టకేలకు అతడు శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. తాజాగా ఇదే విషయంపై యోగ్‌రాజ్ రియాక్ట్ అయ్యాడు. కావాలని వైడ్లు వేసిన పేసర్ షాహీన్ అఫ్రిదీపై ఆయన సీరియస్ అయ్యాడు. అతడిది చీప్ మెంటాలిటీ అంటూ ఏకిపారేశాడు.ఔట్ చేయడం చేతగాక..'భారత్‌తో మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు ప్రవర్తించిన తీరు చెండాలంగా ఉంది. శుబ్‌మన్ గిల్ ఔట్ అయ్యాక అబ్రార్ అహ్మద్ రియాక్ట్ అయిన తీరు అస్సలు బాగోలేదు. అక్కడితో వాళ్లు ఆగలేదు. విరాట్ కోహ్లీ సెంచరీకి చేరువైన సమయంలో అతడ్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దమ్ముంటే మంచి బంతులు వేసి అతడ్ని ఔట్ చేయాల్సింది. అది చేతగాకపోవడంతో షాహీన్ అఫ్రిదీ పదే పదే వైడ్లు వేశాడు. ఇది నిజంగా చీప్ మెంటాలిటీ. ప్రొఫెషనల్ ప్లేయర్లు ఇలాగేనా వ్యవహరించేది.. గెలుపోటములతో సంబంధం లేకుండా బరిలోకి దిగాక ఏ ఆటగాడైనా సింహంలా ఓ చాంపియన్ మాదిరిగా ఆడాలి' అని యోగ్‌రాజ్ స్పష్టం చేశాడు.



# ఇంగ్లండ్‌పై ఆఫ్ఘాన్ ఆశలు.. సెమీస్ చేరాలంటే సంచలనం జరగాలి



చాంపియన్స్ ట్రోఫీ–2025 గ్రూప్ స్టేజ్ మ్యాచులు దాదాపుగా ముగిశాయి. ఇంకా రెండు మ్యాచులు మాత్రమే జరగాల్సి ఉంది. దీంతో అభిమానుల ఫోకస్ సెమీఫైనల్స్‌పై షిఫ్ట్ అవుతోంది. అయితే నాకౌట్ బెర్త్‌ల మీద ఇంకా ఫుల్ క్లారిటీ రాలేదు. గ్రూప్–ఏ నుంచి టీమిండియా, న్యూజిలాండ్ క్వాలిఫై అయ్యాయి. కానీ గ్రూప్–బీ నుంచి ఒక్క ఆసీస్ మాత్రమే సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. సౌతాఫ్రికా–ఇంగ్లండ్ మధ్య ఇవాళ జరిగే కీలక పోరుతో మరో నాకౌట్ బెర్త్ మీద స్పష్టత రానుంది. ఈ తరుణంలో ఇంగ్లీష్ టీమ్ సంచలనం సృష్టించాలని కోరుకుంటోంది ఆఫ్ఘానిస్థాన్.సంచలనం జరిగేనా..ప్రొటీస్‌ను ఇంగ్లండ్ భారీ తేడాతో ఓడించాలని ఆఫ్ఘాన్ కోరుకుంటోంది. ఏకంగా 207 పరుగుల తేడాతో మట్టికరిపించాలని వేడుకుంటోంది. దీనికి కారణం ఆఫ్ఘానిస్థాన్ నాకౌట్ ఆశలు ఇంకా సజీవంగా ఉండటమే. ఆస్ట్రేలియాతో మ్యాచ్ వర్షార్పణం కావడంతో ఆ టీమ్ సెమీస్ చాన్సులు దాదాపుగా ముగిసిపోయాయి. అయితే ఒకవేళ సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో బట్లర్ సేన బిగ్ విక్టరీ కొడితే ఆఫ్ఘాన్‌కు నాకౌట్ ద్వారాలు తెరుచుకుంటాయి. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసి 300 పైచిలుకు స్కోరు బాదాలి. ఆ తర్వాత ప్రొటీస్‌ను 207 పరుగుల తేడాతో ఓడించాలి. ఇవాల్టి మ్యాచ్‌లో ఒకవేళ ఇంగ్లండ్ చేజింగ్ చేయాల్సి వస్తే 300 ప్లస్ టార్గెట్‌ను 11.1 ఓవర్లలోనే అందుకోవాలి. ఒకవేళ సౌతాఫ్రికా గనుక ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో పనిలేకుండా నేరుగా ఫస్ట్ ప్లేస్‌తో సెమీస్‌కు క్వాలిఫై అవుతుంది. మరి.. ఏ జట్టు నాకౌట్‌కు చేరుకుంటుందో చూడాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాలయ్య కోసం బోయపాటి హిమాలయాల్లో బిజీ



నందమూరి బాలకృష్ణ బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను కాంబోలో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సినిమా 'అఖండ 2: తాండవం' వీరిద్దరి కలయికలో వస్తున్న నాల్గవ సినిమా ఇది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు.హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్ ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయని చెబుతున్నారు. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, దసరా కానుకగా ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 'కన్నప్ప' టీజర్ రిలీజ్..ప్రభాస్ లుక్ అదిరింది..ఇదేదో బాగానే ఉండేలా ఉందే..!



మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తూ , నటిస్తోన్న సినిమా 'కన్నప్ప'. సుమారు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. ఈ సినిమా షూటింగ్ అధిక భాగం న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మంచు విష్ణు తెలిపారు.ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. ప్రభాస్, అక్షయ్ కుమార్, శివరాజ్ కుమార్ లాంటి స్టార్స్ ఇందులో అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.కాజల్, మోహన్ బాబు, శరత్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.ఇటీవలే సినిమాలోని ప్రభాస్ లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు.తొలుత ఈ సినిమాలో ప్రభాస్ శివుడి పాత్రలో కనిపిస్తారనే ప్రచారం జరిగింది. కానీ ఆ పాత్రను బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పోషించారు. ప్రభాస్ ఈ సినిమాలో రుద్ర అనే పాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు. ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞా పరిపాలకుడు!!! అంటూ ప్రభాస్ పోస్టర్‌ను 'కన్నప్ప' యూనిట్ విడుదల చేశారు.అయితే ప్రభాస్ లుక్ ఆశించిన స్థాయిలో లేదని విమర్శలు వినిపించాయి.తాజాగా ఈ సినిమా నుంచి మరో టీజర్ వచ్చింది.టీజర్ చూస్తుంటే విజువల్ వండర్‌గా ఈ మూవీ రికార్డు క్రియేట్ చేయడం పక్కా అనిపిస్తోంది.స్టోరీ, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. టీజర్ చివర్లో ప్రభాస్ ఎంట్రీ అదిరిపోయింది. గతంలో ప్రభాస్ లుక్ బాలేదని విమర్శించిన వారి నోర్లు మూయించారు మంచు విష్ణు. టీజర్ చూసిన ఫ్యాన్స్ సినిమా పక్కా హిట్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.గతంలో సినిమాపై ట్రోల్స్ చేసిన వారి సైతం 'కన్నప్ప' హిట్ అవుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ పార్వతి పాత్రలో కనిపించనున్నారు.

# అది నడుమా లేక నయగారా జలపాతమా..?



ఇటీవల కాలంలో సెలబ్రిటీలు సోషల్ మీడియాను ఓ సాధనంగా వాడుతున్నారనే విషయం అందరికి తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఈజీగా రీచ్ కావొచ్చనే అభిప్రాయం చాలామంది సెలబ్రిటీల్లో నెలకొంది. అయితే కొంతమంది సెలబ్రిటీలు ఈ సోషల్ మీడియా ద్వారా తమ టాలెంట్‌ను బయటపెడుతున్నారు. స్టార్ హీరోయిన్లు సైతం సోషల్ మీడియా గట్టిగానే వాడుతున్నారు.సరిగ్గా ఇప్పుడు ఇదే పని చేస్తోంది హీరోయిన్ మాళవిక మోహనన్ .తమిళ ఇండస్ట్రీలో మాళవిక మోహనన్ ఇప్పుడు స్టార్ హీరోయిన్. ఆమె ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కుమార్తె. ఆమె 1993 ఆగస్టు 4న కేరళలోని పయ్యనూరులో జన్మించింది.మాళవిక మోహనన్ 2013లో మలయాళ చిత్రం "పట్టం పోల్" ద్వారా సినీ ఎంట్రీ ఇచ్చింది.తమిళంతో పాటు, మలయాళం, తెలుగు ,హిందీ చిత్ర పరిశ్రమలలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఆ తర్వాత ఆమె "ది గ్రేట్ ఫాదర్", "పేట్ట", "మాస్టర్" వంటి విజయవంతమైన చిత్రాలలో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది.ఏపీలో ఒంటిపూట బడులు: టైమింగ్స్ ఇవే? పేరెంట్స్‌కు బిగ్ రిలీఫ్ఆమె తన నటనకు గాను అనేక అవార్డులను అందుకుంది.మాళవిక మోహనన్ తెలుగులో "హీరో" అనే చిత్రంలో నటించింది. ఆమె ప్రభాస్ హీరోగా నటిస్తున్న "రాజా డీలక్స్" అనే సినిమాలో కూడా నటిస్తోంది.మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విశేషాలతో పాటు, తాను నటిస్తోన్న సినిమా అప్డేట్స్ కూడా అందిస్తుంటుంది.

# సమంతలో ఇంత స్టామినా ఉందా..!



హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత –నాగచైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అందరు భావించారు. కాని వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగ చైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేసుకున్నారు.విడాకులపై నాగచైతన్య పెద్దగా ఎప్పుడు మాట్లాడింది లేదు. కానీ సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. మొత్తానికి వీరి వైవాహిక జీవితం విషాదంగా ముగిసింది."గుడ్ న్యూస్ చెప్పిన అక్కినేని కోడలు..పెళ్లైన మూడు నెలలకే "ఈ మధ్య సమంత నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు.

నాగచైత్యన్యతో విడిపోయిన తర్వాత చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తుందామె.విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' సినిమా తరువాత సమంత మరో తెలుగు సినిమాలో నటించలేదు. 'సిటాడెల్' అనే బాలీవుడ్ వెబ్ సిరీస్‌లో మాత్రం సమంత నటించారు.అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ వెబ్ సిరీస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. మయసైటీస్ వ్యాధితో బాధపడుతున్న సమంత, ఇప్పుడిప్పుడే కోలుకుంది.దీంతో వరుస సినిమాలను లైన్లో పెడుతోంది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి.ఇదిలా ఉంటే తాజాగా సమంత జిమ్‌లో కసరత్తులు చేస్తోన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# తెలంగాణాలో మల్టీప్లెక్స్‌లకు ఊరట



తెలంగాణాలోని మల్టీప్లెక్స్ ఊరట కల్పిస్తూ తాజాగా తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 16 సంవత్సరాలలోపు పిల్లలను కూడా అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది.తెలంగాణాలోని మల్టీప్లెక్స్ ఊరట కల్పిస్తూ తాజాగా తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 16 సంవత్సరాలలోపు పిల్లలను కూడా అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది. ఈమేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సవరించింది. దీనిపై తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధర పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ బి.విజయ్ సేన్ ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వేళాపాలా లేని షోలకు పిల్లలు వెళ్లడం వల్ల వాళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం.. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పదహారేళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశించింది. అంతేకాకుండా, ఈ విషయంపై అన్నివర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. ఈక్రమంలోనే హైకోర్టు ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. పిల్లల ప్రవేశంపై ఆంక్షల వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు హైకోర్టు విధించిన అంక్షలను ఎత్తివేయాలని కోరింది. వారి వాదనలను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకునేవరకూ 16ఏళ్ల లోపు పిల్లలని థియేటర్లలోకి ప్రవేశించవచ్చని తెలిపింది.

# ఒకరు క్లాసు.. ఒకరు మాస్.. ఎలాంటి సినిమా వస్తుందో..



క్లాస్ టచ్ ఉన్న సినిమాలకు కేరాఫ్ కిశోర్ తిరుమల 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగి', 'చిత్రలహరి'.. వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కొంతకాలంగా ఆయన నుంచి ఏ సినిమా అప్‌డేట్ లేదు. సైలెంట్‌గా ఉన్నారు. అంటే ఆయన ఏదో ప్రయత్నంలో ఉన్నారనే ఆయన స్నేహితులు చెబుతున్నారు. ఇప్పుడు మళ్లీ కిషోర్ పేరు వినిపిస్తోంది. రవితేజకు ఓ కథ చెప్పారని, అది ఆల్మోస్ట్ ఫైనల్ అయిందని టాక్ నడుస్తోంది. అయితే కిశోర్‌ది క్లాస్ జానర్. రవితేజ మహా మాస్. మరి వీరిద్దరి కాంబోలో ఎలాంటి సినిమా వస్తుందన్నది ఆసక్తిని కలిగిస్తోంది.మరోవైపు కిషోర్ తిరుమల 'అనార్కలీ' అనే ఓ కథని రెడీ చేశారు. ఇది రవితేజ కోసమా? లేదంటే ఇది వేరే కథా? అనేది తెలియాల్సి ఉంది. అనార్కలి టైటిల్ బాగుంది. కాకపోతే.. ఆ సౌండింగ్‌ను బట్టి చూస్తే లవ్ స్టోరీలా అనిపిస్తోంది. ఇలాంటి సాఫ్ట్ టైటిల్ రవితేజకు ససేమిరా సూట్ కాదు. కాబట్టి, ఇది పూర్తిగా వేరే సినిమా, వేరే కథ అనుకోవాలి. రవితేజ ఫుల్ బిజీగా ఉన్నాడు. 'మాస్ జాతర' రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# బండ్లన్న.. ఏడుకొండల వరకూ పాద యాత్ర..



బండ్ల గణేష్‌కు ఆధ్యాతిక చింతన ఎక్కువ. తిరుమల శ్రీనివాసుడు అంటే మరింత భక్తి ఆయనకు. ప్రస్తుతం ఆయన పాదయాత్ర చేయనున్నారని తెలిసింది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుని దర్శించుకునేందుకు ఆయన పాదయాత్ర చేయబోతున్నారట. షాద్‌నగర్ నుంచి తిరుమల వరకూ పాదయాత్ర చేసి స్వామిని దర్శించుకోనున్నారని సన్నిహిత వర్గాల నుంచి సమాచారం. షాద్‌నగర్ నుంచి తిరుమలకు సుమారు 500 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఇప్పుడు ఆయన పాదయాత్రకు కారణమేంటని ఆరా తీస్తున్నారు అభిమానులు. బండ్లన్న ఏదో పెద్ద సినిమానే ప్లాన్ చేశాడు.. అందుకే శ్రీవారిని ప్రసన్నం చేసుకోవడానికి పాదయాత్ర చేస్తున్నాడంటూ ఆయన అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అయితే ఆయన పాదయాత్ర ఎప్పుడు ప్రారంభిస్తారనేది తెలియాల్సి ఉంది.నటుడిగా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా ఎదిగారు బండ్ల గణేష్. అగ్ర నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికే ఆయన పవన్ కళ్యాణ్‌తో ఒక సినిమా ప్రకటించారు. ఇటు రాజకీయాల్లోనూ యాక్టివ్‌గా ఉంటున్నారు.

# త్రినాధరావుకు మరో సినిమా సెట్.. హీరో ఎవరంటే..




'మేం వయసుకు వచ్చాం' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు త్రినాధరావు నక్కినతదుపరి సినిమా చూపిస్తా మావ, నేను లోకల్, హలో గురు ప్రేమ కోసమే, ధమాకా చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఇటీవల సందీప్ కిషన్ 'మజాకా'చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు త్రినాధ రావు నక్కిన. ఆ సినిమా విడుదలైందో లేదో మరో సినిమాకు సన్నద్ధమవుతున్నారు. ఈసారి హై–ఎనర్జీ ఎంటర్టైనర్ కోసం ప్రామిసింగ్ హీరో హవీష్ కోనేరుతో జతకట్టే ప్రయత్నం చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్టైనర్ సినిమాలను డైరక్ట్ చేయడంలో త్రినాధరావుకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో యంగ్ హీరో హవీష్ డబుల్ బ్లాక్ బస్టర్ సినిమా చేసేందుకు శ్రీకారం చుట్టాడు నక్కిన త్రినాధరావు.ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సెట్స్ పైకి తీసుకెళ్లాడట. మంచి ముహూర్తం చూసుకుని అఫీషియల్ అనౌన్స్‌మెంట్ చ్చేస అవకాశం ఉంది. నువ్విలా, జీనియస్, 7 సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న హవీష్ కోనేరు, త్రినాధరావు డైరెక్షన్‌లో చేయబోయే సినిమాతో తనను తాను కొత్తగా పరిచయం చేసుకో బోతు న్నాడు. రైటర్ బెజవాడ ప్రసన్న అవుట్ చేసాడట.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861